22 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 86 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## రాష్ట్రంలో ఫసల్ బీమా పథకం అమలయితే తప్ప ఆపత్కాలంలో రైతులకు భరోసా ఉండాలంటే పంటల భీమ రావాల్సిందే

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 21:** రాష్ట్రంలో ఫసల్ బీమా పథకం అమలయితే తప్ప ఆపత్కాలంలో రైతులకు భరోసా ఉండాలంటే పంటల భీమ రావాల్సిందేనని ఎమ్మెల్యే పాయల్

# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు




**హైదరాబాద్,ఆగస్టు21( వెలుతురు):** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు



ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న

## నాడు భూస్వాముల పాలనలో ఓరుగల్లు ప్రాంతాన కప్పం కట్టమని అడిగిన ప్రతివాళ్ళకు కత్తిలాంటి జ్ఞాపకం సమ్మక్క-సారక్కలు.

- మంత్రి కొండా సురేఖ



## అవినీతి వ్యతిరేక బిల్లా? బీజేపీ ప్రతీకార ఆయుధమా?

- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు - తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్



## తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

**కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా**

**సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ**



# జర్నలిస్టులారా... బాధపడకండి...

- న్యాయ నిపుణులతో చర్చించకుండా తూతూ మంత్రంగా జీవో ఇవ్వడంవల్లే ఈ దుస్థితి
- ఓట్ల కోసం ఆ రెండు పార్టీలు అడ్డగోలు హామీలిస్తూ అధికారంలోకి వచ్చాక గాలికొదిలేస్తున్నాయి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలవల్లే మీకు ఇళ్ల స్థలాలు రావడం లేదు
- అధికారంలోకి రాగానే జర్నలిస్టులను ఆదుకునే బాధ్యత బీజేపీ తీసుకుంటుంది
- రాష్ట్రంలో ఈసారి అధికారంలోకి వచ్చేది బీజేపీయే
- జర్నలిస్టులకు ఇండ్లు కట్టించి ఇస్తాం


### జర్నలిస్టులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భరోసా



**అరుణాచల్ ప్రదేశ్ వెలుతురు ఆగస్టు 21:** జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ సహా హౌజింగ్ సొసైటీలకు భూ కేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడంతో తీవ్ర నిరాశ, నిస్పృహల్లో మునిగిపోయిన జర్నలిస్టులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బాసటగా నిలిచారు. జర్నలిస్టులెవరూ బాధపడొద్దని సూచించారు. జర్నలిస్టులకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బీజేపీయేనని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా న్యాయ నిపుణులతో ముందుగానే చర్చించి జర్నలిస్టులందరికీ ఇండ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కకపోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అవకాశవాద రాజకీయాలే కారణమని విమర్శించారు. ఓట్లపై ఉన్న శ్రద్ధ జర్నలిస్టులుసహా పేదవర్గాలను ఆదుకోవడంలో లేదని దుయ్యబట్టారు. అరుణాచల్ ప్రదేశ్ పర్యటనలో ఉన్న బండి సంజయ్ కుమార్ జర్నలిస్టుల పిటిషన్ ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసిన సమాచారం తెలుసుకున్న వెంటనే స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలోని

## నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం



## మేడారంలో 40కోట్లతో స్మృతివనం

### మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి



**హైదరాబాద్,ఆగస్ట్21( వెలుతురు):** మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు– రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ,

## ఢిల్లీ సిఎంపై దాడి వ్యవహారం

- రేఖాగుప్తాకు జడ్ ప్లస్ భద్రత
- ఢిల్లీ కమిషనర్‌గా సతీశ్ గోల్చా నియామకం



**న్యూఢిల్లీ,ఆగస్ట్21( వెలుతురు):** ఢిల్లీ సిఎం రేఖాగుప్తాపై దాడితో పరిణామాలు వేగంగా మారాయి. ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను మార్చడంతో పాటు సిఎం రేఖకు జడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించారు. ఈ క్రమంలో



## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

- తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చి పోయావా
- యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,ఆగస్ట్21( వెలుతురు):** తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం

# లాజిస్టిక్స్ హబ్ ఆఫ్ ఇండియాగా ఏపీ

- ఏపీకి సమీకృత లాజిస్టిక్స్ ప్రణాళిక
- ఏపీఎం టెర్మినల్స్ తో ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం
- సీఎం చంద్రబాబు సమక్షంలో కుదిరిన ఎంఓయూ

**అమరావతి, వెలుతురు ఆగస్టు 21:** ఆంధ్రప్రదేశ్ ను సముద్ర వాణిజ్యంలో తూర్పుతీర గేట్ వే గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు వాస్తవ రూపం దాలుస్తున్నాయి. అంతర్జాతీయ షిప్పింగ్ లాజిస్టిక్స్, పోర్టుల నిర్వహణ లో అగ్రశ్రేణి కంపెనీ ఏపీ మోలర్ మేర్స్క్ అనుబంధ సంస్థ ఏపిఎం టెర్మినల్స్ రాష్ట్రంలోని పోర్టుల అభివృద్ధికి ఏపీ మారి టైమ్ బోర్డుతో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రూ. 9 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాలను ఏపీఎం టెర్మినల్స్ కల్పించనుంది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీ మారిటైమ్ బోర్డు– ఏపీఎం టెర్మినల్స్ సంస్థలు ఒప్పందాన్ని చేసుకున్నాయి. ఈ పోర్టుల్లో ఆధునిక టెర్మినల్స్, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసి నిర్వహణను చేపట్టనుంది. తద్వారా ప్రత్యక్షంగా 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కే అవకాశం ఉంది. మరోవైపు దేశీయంగా ఉన్న మార్కెట్ లో సరకు రవాణాకూ ఏపీఎం టెర్మినల్స్ సంస్థ సేవలు ఉపకరించాలని సీఎం స్పష్టం చేశారు. పోర్టులకు అనుబంధంగా ఆర్థిక ఎకో సిస్టంను రూపొందించాలని సీఎం సూచించారు. పోర్టులు, లాజిస్టిక్స్ తో ఏపీని ఫ్యూచర్ ఎకానమీగా తయారు చేయాలన్నదే



## రాష్ట్రంలో ఫసల్ బీమా పథకం అమలయితే తప్ప ఆపత్కాలంలో రైతులకు భరోసా ఉండాలంటే పంటల భీమ రావాల్సిందే

శంకర్ అన్నారు, జైనథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైనద్, బేల, సాత్నాల మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన కుటుంబానికి ఆర్థిక భారం నుండి కాస్త ఉపశమనం కలిగించేందుకు ఒక లక్ష నగదు ఎంతో కొంత దోహదపడుతోందని అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన చెక్కులు అందేలా అధికారులు సహకరించాలని కోరారు. పేదవారు ఆడపిల్లల పెళ్లిల్లు చేసేందుకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

## నాడు భూస్వాముల పాలనలో ఓరుగల్లు ప్రాంతాన కప్పం కట్టమని అడిగిన ప్రతివాళ్ళకు కత్తిలాంటి జ్ఞాపకం సమ్మక్క-సారక్కలు.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 21:**

నేడు కారు పార్టీ నేతలు, కల్వకుంట్ల గడీలకు ఊడిగం చేసే అతి కొంతమందికి కలలో కూడా కలవరం తీసుకువచ్చేంతటి జ్ఞాపకాలు కొండా సురేఖ – సీతక్కలు. రాష్ట్ర మంత్రి సీతక్క నాకు ఒక చెల్లి, అక్కతో సమానం. ఆమెతో నాది ఉద్యమాల పేగు బంధం. అటువంటి మా ఇద్దరిపై అతి కొంతమంది మీడియా సోదరులు సంఘర్షణపూరిత వాతావరణం సృష్టించాలని... ఆ విధంగా వార్తలు రాస్తూ... రాయించుకుంటూ పైశాచిక ఆనందం పొందుతున్న వైఖరి చాలా రోజులుగా చూస్తున్న. గురువారం రోజున జరిగిన పరిణామాలు నిశితంగా పరిశీలించిన తర్వాత నాకు చాలా బాధేసింది. మా ఇద్దరి మధ్య ఎటువంటి గొడవలేనప్పుడు అతి కొంతమంది మీడియా సోదరులకి ఎందుకు అంత ఉత్సాహమో నాకు అర్థం కావడం లేదు. సీతక్క చెప్పినట్టు రాజకీయాల్లో ఆడబిడ్డలను ఎదగనివ్వాలి... సమాజంలో ఆడబిడ్డలు ఎదుగుతుంటే ఓర్వలేని కొన్ని శక్తులను చూస్తున్నం. పిత్రుస్వామిక వ్యవస్థలు వాళ్ళని పుత్రులు, మిత్రులు అని అనుకోవాలి. సొంత ఇంట్లో ఆడబిడ్డలను ఏకాకి చేస్తూ దృష్ట రాజకీయం చేస్తున్నవారు... వారికి మీడియాలో వంత పాడుతున్న అతి కొంతమందిని చూస్తే నిజంగా జాలేస్తుంది. ఆ అతికొంతమంది మీడియా సోదరులే మా మధ్య విభజన సృష్టించాలని యత్నించడం సహేతుకం కాదు. గతంలో సమ్మక్కసారక్క జాతరకి నేను ఎందుకు రాలేదో వివరంగా చెప్పిన.... అప్పుడు నేను డెంగ్యూ జ్వరంతో బెడ్ ఉండి మరీ మీడియాకి బైట్ కూడా విడుదల చేసిన. అది తెలిసిన తర్వాత కూడా ఈ అతి కొంతమంది మీడియా సోదరులకు ఈ రోజు సీతక్కను అలా అడిగారంటే వారిది అక్కసు కాకపోతే ఏమనుకోవాలి. అటువంటి అతి కొంతమంది మీడియా సోదరులకు నేను మళ్ళీ చెబుతున్నా... మా మధ్య రాజకీయ విభేదాలు గానీ, వ్యక్తిగత విభేదాలు లేవు. మరి ఎప్పుడు రావు కూడా. మేము సమ్మక్క సారలమ్మ మాదిరి కలిసే ఉన్నాం. కడదాకా నాది అదే వైఖరి. తమ మధ్య విభేదాలు ఉన్నట్లుగా కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా జర్నలిస్టులు కుట్రపూరితంగా కథనాలు రాస్తున్నది పరిశీలిస్తున్న. వాటిని తీవ్రంగా ఖండిస్తున్న. మహిళలుగా తామిద్దరం కలిసి ప్రజాసేవలో ఉంటే కొందరు జీర్ణించుకోలేక తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నరు. ఈ విషయాన్ని మీడియా సోదరులు అందరు గమనించాలని నా ప్రత్యేక మనవి. ఎందుకంటే, ఒక మహిళ రాష్ట్ర రాజకీయాల స్థాయికి ఎదగడం అంటే అతి సామాన్యమైన విషయం కాదని ఆ అతికొంతమంది మీడియా సోదరులు గుర్తించాలని ప్రార్థన.

## అవినీతి వ్యతిరేక బిల్లా? బీజేపీ ప్రతీకార ఆయుధమా?

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 21:**

లోక్‌సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టిన "అవినీతి నేరమయ రాజకీయ నేతల బిల్లు" అసలైన ఉద్దేశ్యం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం కాదు. ప్రతిపక్ష నాయకులపై రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడమే అసలు లక్ష్యం. బిల్లులోని "30 రోజుల నిర్బంధం ఉంటేనే పదవి తొలగింపు" అనే నిబంధన న్యాయవ్యవస్థను మించిన శిక్ష విధానంగా మారుతుంది. ఇంకా కేసు రుజువు కాకుండానే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను పదవి నుంచి తొలగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ఇప్పటికే సీబీఐ, ఈడీ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రత్యర్థులపై రాజకీయంగా వాడుకుంటున్నది. ఇప్పుడు ఈ బిల్లుతో ఆ దుర్వినియోగానికి న్యాయపరమైన కవచం ఇస్తున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులను కేవలం 30 రోజుల నిర్బంధం ఆధారంగా తొలగించడం అనేది ఓటర్ల తీర్పును అవమానపరచడమే. ఇది అవినీతి వ్యతిరేక పోరాటం కాదని, బీజేపీ వ్యతిరేక నాయకులపై దాడి చేయడానికి రూపొందించిన ప్రతీకార ఆయుధమని అసదుద్దీన్ ఓవైసీ సరైనంగా ఎత్తిచూపారు.

కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేస్తున్నది ఏమిటంటే:

నిజమైన అవినీతి వ్యతిరేక పోరాటం బీజేపీ తమ కూటమి పార్టీల్లో, తమ స్వంత నాయకుల్లో ఉన్న అవినీతిపరులపై మొదలు పెట్టాలి.

న్యాయస్థానం తీర్పు వచ్చే వరకు ఎవరినీ దోషులుగా ప్రకటించరాదు.

ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ఈ తరహా బిల్లులను కాంగ్రెస్ గట్టిగా వ్యతిరేకిస్తుంది.

## మేడారంలో 40కోట్లతో స్మృతివనం

అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియ చేశారు. గురువారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతరకు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- మంత్రి ధనసరి అనసూయ వెల్లడించారు. 13 వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు-ందని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ను విస్తరించి డివైడర్లు ఏర్పాటు- చేస్తున్నట్టు- చెప్పారు. దీనితో పాటు- అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు- తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు- కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు- కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ- సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పనులను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచాయితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు- తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు- వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.

# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

# జర్నలిస్టులారా... బాధపడకండి...

ముఖ్యాంశాలిలా ఉన్నాయి...

జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ సహా హౌజింగ్ సొసైటీలకు భూ కేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడం దురదృష్టకరం. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వైఫల్యమే. న్యాయ నిపుణులతో చర్చించకుండా తూతూ మంత్రంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ జీవో జారీ చేశారు. న్యాయ స్థానంలో ఆయా ప్రభుత్వాలు సరైన వాదనలను విన్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందడంవల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా భావిస్తున్న జర్నలిస్టుల జీవితాలు దుర్భరంగా మారాయి. చాలీచాలని జీతాలతో పనిచేస్తూ అద్దె ఇండ్లలో నివసిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు సమాజమంతా తీవ్ర నిరాశలో ఉంది. వారిని ఆదుకుని అండగా నిలవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోకపోతే వారికి న్యాయం చేసే బాధ్యత బీజేపీ తీసుకుంటుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీయే. అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయ నిపుణులతో చర్చించి న్యాయ పరమైన ఇబ్బందులు తలెత్తకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లను నిర్మించి ఇస్తాం.

# ఢిల్లీ సిఎంపై దాడి వ్యవహారం

ఢిల్లీ నూతన పోలీస్ కమిషనర్‌గా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సతీశ్ గోల్చా నియమితులయ్యారు. ప్రస్తుత సీపీ శశిభూషణ్ కుమార్ సింగ్ స్థానాన్ని ఆయన భర్తీ చేయనున్నారు. సీఎం రేఖా గుప్తాపై దాడి జరిగిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. గోల్చా ప్రస్తుతం ఢిల్లీ జైళ్ల డీజీగా విధులు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుందని, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగుతుందని హోంశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇదిలా ఉండగా.. సంజయ్ అరోరా పదవీ విరమణ నేపథ్యంలో ఆగస్టు 1న ఢిల్లీ సీపీగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎస్‌బీకే సింగ్.. హోం గార్డ్స్ డీజీగా కొనసాగనున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతివారం నిర్వహిస్తున్న 'జన్ సున్వాయ్' కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఫిర్యాదుదారు ముసుగులో వచ్చిన దుండగుడు.. పత్రాలను అందిస్తూ సీఎంపై ఒక్కసారిగా దాడికి తెగబడ్డాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు దుండగుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన ఆటో డ్రైవర్ సకారియా రాజేశ్‌భాయ్ ఖిమ్జిభాయ్(41)గా గుర్తించారు. నిందితుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఢిల్లీలోని వీధి కుక్కలను తరలిస్తున్నారనే కోపంతోనే తాను ఈ దాడికి పాల్పడినట్లు- నిందితుడు పోలీసులకు చెప్పినట్లు- జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ముఖ్యమంత్రి రేఖా గుప్తా(51)పై దాడి జరుగడంతో ఆమెకు కేంద్రం 'జెడ్' కేటగిరి భద్రతను కల్పించింది. ఆమె అధికారిక నివాసం, క్యాంప్ కార్యాలయంలో కూడా పారామిలిటరీ బలగాలకు చెందిన విఐపి సెక్యూరిటీ- గ్రూప్(విఎస్‌జి) భద్రత కల్పించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ఢిల్లీ ముఖ్యమంత్రి భద్రత బాధ్యతలను సిఆర్‌పిఎఫ్ తీసుకుంది. ఆమెకు జెడ్ కేటగిరి భద్రత కల్పించారు. ఇప్పుడు ఆమెకు 24 గంటల పొడవునా పాతిక మంది సిఆర్‌పిఎఫ్ కమాండోలు భద్రత కల్పిస్తున్నారు. సిఆర్‌పిఎఫ్ అస్సాం సిఎం హిమంత బిశ్వ శర్మ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, కర్ణాటక గవర్నర్లు వంటి హైప్రొఫైల్ వ్యక్తులకు కూడా భద్రత కల్పిస్తోంది. ఇదిలావుండగా 26వ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి సతీశ్ గోల్చా నియమితులయ్యారు. దీనికి సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. గోల్చా ప్రస్తుతం తీహార్ జైలు డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ఆయన గతంలో ఢిల్లీ పోలీస్ డిసిపి, జాయింట్ సిపిగా కూడా పనిచేశారు. ఆయన ఎస్‌బికె సింగ్ స్థానంలో ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు-ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ- కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా మీది కాదు.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

## లాజిస్టిక్స్ హబ్ ఆఫ్ ఇండియాగా ఏపీ

తమ లక్ష్యమని సీఎం అన్నారు.

**లాజిస్టిక్స్ హబ్ అఫ్ ఇండియాగా ఏపీ**

ఆంధ్రప్రదేశ్ ను దేశంలో లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైలు, రోడ్డు, అంతర్గత జలమార్గాలు, వాయు మార్గాల ద్వారా రవాణా అయ్యే కార్గోకు సంబంధించి సమగ్ర ప్రణాళిక రూపకల్పనలో సహకారం అందించాలని ఏపీఎం టెర్మినల్స్ సంస్థను సీఎం కోరారు. తెలంగాణా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్నాటక, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలు ఏపీలోని పోర్టులపైనే ఆధారపడుతున్నాయని.. ఈ రాష్ట్రాల నుంచి వచ్చే సరకు అతి తక్కువ వ్యయంతో రవాణా అయ్యేలా ఈ ప్రణాళిక ఉండాలని సీఎం సూచించారు. ఏపీలో 1053 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో ప్రతీ 50 కిలోమీటర్లకు ఒక పోర్టు, లేదా హార్బర్ నిర్మాణం చేపట్టేలా కార్యాచరణ చేపట్టామని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు ఏపీఎం టెర్మినల్స్ – ఏపీ మారిటైమ్ బోర్డు మధ్య అవగాహనా ఒప్పందం కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ సహా ఇతర ఉన్నతాధికారులు, ఏపీఎం టెర్మినల్స్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

## తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

**హైదరాబాద్,ఆగస్ట్21( వెలుతురు):**

సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిప డ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీ-వీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ-వీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీ-ఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు- అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు- మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను లేఖ రూపంలో తెలియజేశాను. తన తండ్రిగారైన కేసీఆర్ కి తాను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. తాను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ గారికి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి తనపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని తాను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్షగట్టారు. ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎల్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటానని మాట ఇస్తున్నానని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

## నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

**న్యూఢిల్లీ,ఆగస్ట్21( వెలుతురు):**

భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించ నున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ -ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా – సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ- ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు- బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

వెలుతురు



# మీ కష్టాలను విస్మరించలేం, మీ ధైర్యాల్ని మర్చిపోలేం...

- మీ ధైర్యం, త్యాగం భారత్ హృదయాలలో ఎప్పటికీ సజీవం
- దేశాన్ని కాపాడే మీకు గౌరవ, మర్యాదలు, సౌకర్యాలతో జీవించేలా చేస్తాం
- ఆధునిక నిఘా పరికరాలు, అత్యాధునిక రవాణా మాధ్యమాలు, పటిష్టమైన కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలను కల్పిస్తాం
- ఐటీబీపీ జవాన్లను ఉద్దేశించి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వ్యాఖ్యలు
- ఐటీబీపీ సిబ్బంది సంక్షేమం కోసం పలు అభివృద్ధి పనుల ప్రారంభించిన కేంద్ర మంత్రి
- అంతకుముందు అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూతో బండి సంజయ్ భేటీ
- అరుణాచల్ ప్రదేశ్ అభివృద్ధిపై చర్చ
- ఖండూకు బర్త్ డే విషెస్ చెప్పిన కేంద్ర మంత్రి







**ఇటానగర్ వెలుతురు ఆగస్టు 21:**
“ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) జవాన్ల ధైర్య సాహసాలు మరువలేం. వారి కష్టాలను విస్మరించలేం, వారి సేవలను తక్కువగా అంచనా వేయలేం”అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వారి ధైర్యం, త్యాగాలు భారతీయుల హృదయాలలో ఎప్పటికీ సజీవంగా నిలిచిపోతాయని చెప్పారు. దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుకునే జవాన్లకు గౌరవ మర్యాదలతోపాటు సౌకర్యాలతో జీవించేలా చేసేందుకు కేంద్రం క్రుషి చేస్తుందని పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా గురువారం రోజున అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఇటానగర్ కు విచ్చేశారు. ఈ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమాఖండూ ఆహ్వానం మేరకు బండి సంజయ్ ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈరోజు పెమా ఖండూ పుట్టినరోజు. ఈ నేపథ్యంలో ఖండూకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుండి నేరుగా పపుంపుర జిల్లాలోని యుపియా గ్రామం వద్దనున్న ఐటీబీపీ 31వ బటాలియన్ హెడ్‌క్వార్టర్స్ ను సందర్శించారు. తొలుత అమరవీరుల ఘాట్ వద్ద పూలమాల వేసి వీరమరణం పొందిన ఐటీబీపీ జవాన్లకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఐటీబీపీ సిబ్బంది కేంద్ర మంత్రికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం 31వ బటాలియన్ ఐటీబీపీకి సంబంధించి కొత్తగా నిర్మించిన ఏఎస్ఐ మెస్ (భవనం-45), Animal Training School వద్ద లోహిత్‌పూర్‌లో అధికారుల మరియు సబ్‌ఆర్డినేట్ అధికారుల నివాస సముదాయం. పరిపాలనా భవనం & అధికారుల మెస్, 10 పడకల ఆసుపత్రి బసార్‌లో 49వ బెటాలియన్ ఏఎస్ఐ మెస్, నివాస సముదాయాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐటీబీపీ సైనికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ బండి సంజయ్ మాట్లాడుతూ “దేశ భద్రతకు ఆత్మ అయిన ఐటీబీపీ ధైర్యవంతులైన హిమవీరుల మధ్య నిలబడటం గర్వంగా ఉంది. ఈ మహత్తర దళానికి చెందిన అమర వీరులకు నా వందనాలు. దేశం కోసం విలువైన ప్రాణాలను త్యాగం చేసిన యోధుల పేర్లు ప్రతి పౌరుడికి తెలిసి ఉండకపోవచ్చు. కానీ వారి ధైర్యం, త్యాగం భారత్ హృదయాలలో ఎప్పటికీ సజీవంగా ఉంటాయి”అని కొనియాడారు. “భారత్-టిబెట్ సరిహద్దు పోలీస్ ఒక సాధారణ దళం కాదు. అక్కడ ఆక్సిజన్ అరుదు, ఉష్ణోగ్రతలు మైనస్ లో ఉంటాయి. మీరు రక్షించేది కేవలం భూమిని మాత్రమే కాదు. ఈ దేశపు సార్వభౌమాధికారాన్ని కూడా. లడాఖ్ మంచు పర్వతాల నుండి అరుణాచలంలోని సుదూర అరణ్యాల వరకు పహరా కాస్తున్న మీ “శౌర్యం, దృఢత్వం, కర్తవ్యనిష్ఠ”కు సజీవ రూపం.”అని పేర్కొన్నారు. దేశాన్ని కాపాడే సైనికులు గౌరవ మర్యాదలతోపాటు సౌకర్యాలతో జీవించేలా చేయడం కేంద్రం బాధ్యత అని తెలిపారు. “అందులో భాగంగానే గురువారం రోజున పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం ఈ ప్రాజెక్టులను వాస్తవ రూపంలో నిలబెట్టిన ఇంజనీర్లు, ప్రణాళికకర్తలు, కార్మికులకు అభినందనలు. వారు యూనిఫామ్ ధరించకపోయినా, వారి సేవ కూడా దేశసేవనే. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్ర సాయుధ పోలీస్ దళాల ఆధునీకరణ, మౌలిక వసతుల బలోపేతం, జీవన ప్రమాణాల పెంపు, వృత్తి పురోగతి భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం.”అని చెప్పారు. సాధారణంగా వ్యక్తులు వెళ్లేందుకు వెనకాడే ప్రదేశాల్లో తెగించి విధులు నిర్వర్తిస్తున్న హిమ వీరుల కుటుంబాలకు మెరుగైన నివాస సదుపాయాలతోపాటు వైద్య, విద్యా సదుపాయాలు కల్పించడంతోపాటు కుటుంబ సభ్యులను తరచూ కలుసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. అట్లాగే వారి బదిలీలు, ప్రమోషన్ల విషయంలో ప్రాధాన్యతనివ్వడంతోపాటు ఆధునిక శిక్షణా పరికరాలు, ఆధునిక నిఘా పరికరాలు, అత్యాధునిక రవాణా మాధ్యమాలు, పటిష్టమైన కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కేంద్రం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని చెప్పారు. హిమవీర్ వెల్ఫేర్ అసోసియేషన్ (HWWA) - ఆధ్వర్యంలో ఐటీబీపీ సిబ్బంది కుటుంబాల శ్రేయస్సు, ఆరోగ్యం, విద్య, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. “ఏదేమైనా దేశం కోసం పాటుపడుతున్న సైనికుల ధైర్యాల్ని మర్చిపోలేం, మీ కష్టాలను విస్మరించలేం, మీ సేవలను తక్కువగా అంచనా వేయలేం. సమస్యల పరిష్కారంపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటాం. ఇదే ఉత్సాహంతో, ధైర్యంతో దేశానికి సేవలందించాలని కోరుతున్నా.”అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రితోపాటు అరుణాచల్ ప్రదేశ్ హెూంమంత్రి మమా నటుంగ్, డీజీపీ ఆనంద్ మోహన్, డిప్యూటీ కమిషనర్ విశాఖ యాదవ్, స్థానిక మేయర్ తమ్మె పసింగ్, చీఫ్ ఇంజనీర్లు భట్టాచార్య, ముఖేష్ కుమార్, ఈఈలు రాజేశ్ దవే, సరస్వతి కొన్వార్ హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇటానగర్ వెళ్లి రాత్రి అక్కడే బస చేస్తారు. ఈరోజు ఉదయం మేఘాలయ రాష్ట్ర పర్యటనకు వెళ్లనున్నారు.






**అరుణాచల్ ముఖ్యమంత్రి పెమా ఖండూతో మర్యాద పూర్వకంగా సమావేశమైన దేకంద్ర మంత్రి బండి సంజయ్**

ఇటానగర్ వెలుతురు ఆగస్టు 21:

# మాదాపూర్‌లో ఆక్రమిత స్థలంలో కట్టడాలు

- ఫిర్యాదుతో స్పందించి కూల్చివేసిన హైడ్రా
- సుమారు 400 కోట్ల విలువ భూమికి ముక్తి



**హైదరాబాద్,ఆగస్ట్21( వెలుతురు):**
హైడ్రా దాడితో నగరంలో భారీ విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం నుండి బయటపడింది. ప్రజావాణజలో వచ్చిన ఫిర్యాదను ధృవకీరించి సకాలంలో స్పందించింది. దీంతో కోట్ల విఉలువైన ప్రభుత్వ భూమిని కాపాడగలిగారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ ప్రాంతంలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో పార్కులతో పాటు– రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. 22.20 ఎకరాల్లో సుమారు 100 ప్లాట్లతో అనుమతి పొందిన ఈ లేఔట్‌లో 4 పార్కులుండగా దాదాపు 8,500 గజాలుగా ఉన్న రెండు పార్కులు కబ్జాకు గురయ్యాయి. అలాగే 5 వేల గజాల మేర రోడ్డు కూడా కబ్జాకు గురైంది. వీటికి తోడు.. 300ల గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వెలిసిన హోటల్ షెడ్డును కూడా హైడ్రా తొలగించింది. ఇలా మొత్తం 16000 గజాల స్థలాన్ని హైడ్రా కబ్జా చెర నుంచి కాపాడింది. దీని విలువ సుమారు రూ.400 కోట్ల వరకు ఉంటుందని అంచనా. 1995లో అనుమతి పొందిన ఈ లేఔట్‌ను 2006లో ప్రభుత్వం రెగ్యులరైజ్ కూడా చేసింది. ఇదే అదనుగా ఈ లేఔట్ ప్రకారం జీహెచ్‌ఎంసీకి గిఫ్ట్ డీడ్ చేసిన పార్కులను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఔట్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో విచారించిన హైడ్రా అధికారులు కబ్జాలు వాస్తవమే అని నిర్ధరించుకున్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు వాటిని గురువారం తొలగించారు. వెనువెంటనే పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్టు– సూచిస్తూ బోర్డులు కూడా పెట్టారు. పార్కులు, ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు– చేశారు. కబ్జాకు పాల్పడ్డవారిపై పోలీసు కేసులు పెడుతున్నట్టు– హైడ్రా అధికారులు తెలిపారు. హైటెక్ సిటీ నుంచి కొండాపూర్ రహదారికి ఆనుకొని మెటల్ చార్మినార్‌కు ఎదురుగా సుమారు 300 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి.. అనుమతి లేకుండా హోటల్ నిర్మించి అద్దెలను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి పొందుతున్నాడని జూబ్లీ ఎన్‌క్లేవ్ ప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే స్థలంలో భారీ ప్రకటనల హోర్డింగ్ కూడా పెట్టి రెండింటి ద్వారా నెలకు రూ.4 లక్షల వరకూ ఆదాయం పొందుతున్నాడని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో హోటల్‌ను నిర్మించి అద్దె వసూలు చేస్తున్న వైనంపై గతంలో జీహెచ్‌ఎంసీ నోటీసులు కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 2006లో రెగ్యులరైజ్ అయిన లే ఔట్ అక్కడి ప్లాట్ యజమానులకు తెలియకుండా తర్వాత ఎలా రద్దవుతుందని వాపోయారు. యూఎల్‌సీ ల్యాండ్ అయితే ప్రభుత్వానికి చెందుతుందని.. మధ్యలో జైహింద్‌రెడ్డిది ఎలా అవుతుందని ఎన్‌క్లేవ్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయనపై చాలావరకు ల్యాండ్ గ్రాబింగ్ కేసులున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. దీంతో హైడ్రా గురువారం ఆక్రమణలను కూల్చివేసింది. అలాగే దీనిపై చర్యలకు కూడా ఉపక్రమించనుంది. హైడ్రా చర్యను లే ఔట్ యజమానులు అభినందించారు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

- విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, ఆగస్టు21( వెలుతురు):**
భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

# ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం

- అకౌంట్స్, ప్రమాణాల పరిశీలనకు ఆదేశం

**హైదరాబాద్,ఆగస్ట్21( వెలుతురు):**
ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు– ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఫీజులు నిర్ధరించాలని నిర్ణయించింది. ఈమేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నేషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాలను సైతం పరిగణనలోకి తీసుకోనున్నట్టు– ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజీల్లో విద్యార్థులకు ప్లేస్ మెంట్స్ ఎలా ఉన్నాయి అనే అంశాలపైనా దృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను సైతం పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధరించనున్నట్టు– ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.



# సంపాదకీయం..

# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా ?




కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యధాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ది లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణ లతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

## యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు

**- ఏర్పాట్లపై ఆరా తీసిన కలెక్టర్ లక్ష్మీశ**

**విజయవాడ,ఆగస్ట్21( వెలుతురు):** యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ (యుపిఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు చేసిన తుది ఏర్పాట్లపై గురువారం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సి మెయిన్స్ పరీక్షలను నగరంలోని లబ్బీపేట రెడ్ సర్కిల్ లోని బిషప్ అజరయ్య బాలికల కళాశాల పరీక్ష కేంద్రంలో ఈనెల 22,23,24 తేదీలు మరియు 30,31 తేదీలలో ఐదురోజుల పాటు- నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 106 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, పేపర్-1 ఎస్సే పరీక్షను, 23వ తేది శనివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -2లో జనరల్ స్టడీస్-1, 23వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్ -3లో జనరల్ స్టడీస్ -2, 24వ తేదీ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -4లో జనరల్ స్టడీస్-3, 24వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్-4 లో జనరల్ స్టడీస్ -4, తిరిగి 30వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్-ఏలో ఇండియన్ లాంగ్వేజ్, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్ -బి ఇంగ్లీష్, 31వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -6లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్-7లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-2 పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పై పరీక్షల నిర్వహణకు 11 మంది ఇన్విజిలేటర్లను నియామించామన్నారు. ఆరుగురు విభిన్న ప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు అదే కళాశాల (బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశా) పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు- చేశామన్నారు. పరీక్షల నిర్వహణకు ఇద్దరు వెన్యూ సూపర్వైజర్లు, ఇద్దరు అసిస్టెంట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు- చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన విధంగా ఎటు-వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు- పరీక్ష కేంద్రంలోకి అనుమతించకుండా ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేయాలని, విధ్యుత్ కు ఎటు-వంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా ఏపీఎస్ ఆర్టీసీ ఆ రూట్‌లో బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎటు-వంటి ఇబ్బందులు ఎదురైనా పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు-చేసినట్లు- జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, యుపిఎస్సి డిప్యూటీ- సెక్రటరీ, ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ సునీల్‌కుమార్ అగర్వాల్, డిఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, ఆర్డీఓ కె. చైతన్య, బిషప్ అజరయ్య బాలికల కళాశాల ప్రిన్సిపల్ కె.సంధ్య, వైస్ ప్రిన్సిపల్ వి.సునీత, ÷జైన్ అధికారులు బి.రామకృష్ణ నాయక్, సి.లక్ష్మీ నారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

## ప్రకృతి విధ్వంసం నుండి సాంస్కృతికోద్యమం వరకు

# బహుజన బతుకమ్మ పయనం


ప్రపంచమంతా ఒక కొత్త శతాబ్దపు సవాళ్లను ఎదుర్కొంటోంది. మనిషి ఆర్థికాభివృద్ధి కోసం చేసిన కృషి, అతని ఆధునిక ఆవిష్కరణలు, పరిశ్రమల విస్తరణలు - ఇవన్నీ ఒక వైపు సౌకర్యాలు, సంపదలు అందించినా, మరోవైపు భూమాతను మెల్లమెల్లగా క్షీణింపజేస్తున్నాయి. ఈ రోజు మనం ఊపిరి పీల్చే గాలిలో కర్బన ఉద్గారాల శాతం పెరిగిపోతోంది. మనం తాగే నీరు రసాయనాల కింద నలిగిపోతోంది. మనం నడిచే నేల, మన పంటల మట్టికూడా భారం భరించలేక వాడిపోతోంది. పత్రికలు, టెలివిజన్లు, అంతర్జాతీయ సదస్సులు - అందరిలో ఒకే చర్చ,ప్రకృతి రక్షణ లేకపోతే మనిషి భవిష్యత్తు ఉండదని.ఇటీవల BRICS దేశాలు కూడా ఈ అంశంపై చర్చించాయి. అయితే, ఆ చర్చలు దిద్దుబాటు చర్యలకు దారితీయక ముందే మధ్యలో ఆగిపోయాయి. ఇది ఒక దేశానికి మాత్రమే కాదు, మొత్తం ప్రపంచానికి సంకేతం - ప్రకృతి పరిరక్షణ కేవలం నినాదంగా మారిపోతోందా? లేకా దాన్ని కాపాడటానికి మనిషి నిజమైన పోరాటం మొదలు పెట్టాడా? అనే ప్రశ్న ఇప్పుడు మన ముందుంది.

ఒకప్పుడు మన పూర్వికులు గాలి, నీరు, మట్టి, అగ్ని, ఆకాశాన్ని పంచభూతాలుగా పూజించారు. అవే జీవనాధారమని గ్రహించారు. కాని ఆధునిక కాలంలో ఈ వనరులన్నీ "సరుకులుగా" మారాయి.

నీరు - బాటిల్‌లో బందీ అయింది.గాలి - ఎయిర్ కండీషనర్‌లలో వస్తువుగా మారింది.మట్టి - సిమెంట్ కంపెనీల్లో లాభాల పంటగా మారింది.రాళ్లు, కొండలు - గ్రానైట్ కంపెనీలకు నల్లధన వనరులుగా మారాయి.ప్రకృతి వనరులు వినియోగ వస్తువులా? లేక జీవనాధారమా? అనే ప్రశ్న కేవలం మన దేశానికే కాదు, ప్రపంచమంతటా చర్చనీయాంశం అవుతోంది. మనిషి దోపిడీకి కొలమానం ఏమిటి? అనే ప్రశ్నకు సమాధానం ఇంకా దొరకలేదు.అభివృద్ధి పేరిట జరుగుతున్న అడవుల విధ్వంసం ఇప్పుడు ఒక ఘోర వాస్తవం.రోడ్లు వేయడానికి అడవులు నరికేస్తున్నారు.గనుల తవ్వకాల కోసం కొండలను పొడిచేస్తున్నారు. పరిశ్రమల విస్తరణ కోసం పచ్చదనాన్ని నాశనం చేస్తున్నారు.ఇది ఎవరికి మేలు చేస్తోంది అడవి బిడ్డలైన ఆదివాసులకు? లేక కార్పొరేట్లకు గ్రానైట్ కంపెనీలు కొండలను పిండేస్తే, వన్యప్రాణులు తమ వాసస్థలాలు కోల్పోతారు. చెల్లాచెదురైన కోతులు, అడవి పందులు, చిరుతలు కూడా గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వస్తున్నాయి. రైతు పొలాల్లో పండించిన కూరగాయలు, అవరాలు, మిరపకాయలు, చెరకు - ఇవన్నీ జంతువుల బారిన పడుతున్నాయి. ఒకప్పుడు మనిషి అడవిలో వేటాడేవాడు. ఇప్పుడు జంతువులే మనిషి ఇళ్లలోకి దూసుకువస్తున్నాయి. ఇది ప్రకృతి సమతుల్యం భంగం కావడానికి ఒక స్పష్టమైన ఉదాహరణ. అడవులు నాశనం అయితే వర్షపాతం కూడా



తగ్గుతుంది. కొండలు పాడవుతే, గోదావరి-కృష్ణ నదులు కూడా తన గర్భాన్ని కోల్పోతాయి. మట్టినాశనం కరువు, వరదలకు దారితీస్తుంది. ఈ రోజుల్లో రైతు పంట వేసే ముందు మూడు భయాలు ఆలోచించాల్సి వస్తోంది, వర్షం పడుతుందా?,పంట నిలుస్తుందా? జంతువులు, వరదలు, కరువులు దెబ్బతీయవా? రైతు భయం కేవలం పంటలో లాభం నష్టాలకే కాదు. భవిష్యత్ తరాలకు జీవనాధారం ఇవ్వగలిగే భూమి మిగులుతుందా? అనే ప్రశ్న. వ్యవసాయం కేవలం ఒక వృత్తి కాదు. అది మన సమాజం ఉనికికి మూలం.అడవులు నాశనం కావడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటోంది. కూలి పనులు తగ్గిపోతున్నాయి. అనధికారిక మార్గాల్లో గంజాయి సాగు పెరుగుతోంది. ఈ మత్తు పదార్థాలు బడుల దాకా చేరుతున్నాయి. యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.గంజాయి మత్తులో కూరుకుపోయిన యువత చదువును వదులుతున్నారు, కుటుంబాలను నిరాశలో ముంచుతున్నారు, నేరాలకు పాల్పడుతున్నారు. ఇదే పరిస్థితి తెలంగాణ లో పదేళ్లలో సుమారు 16 వేల పోక్సో కేసులు నమోదైనాయి అనే దారుణ గణాంకంలో కనిపిస్తోంది. ఒక సమాజం భవిష్యత్తు అయిన చిన్నారులపై ఇంతటి దాడులు జరగడం కేవలం నేరం మాత్రమే కాదు, ఒక నాగరికతకే మచ్చ. ఇలాంటి సంక్షోభాల మధ్య సమాజాన్ని నిలబెట్టేది ఒకే శక్తి




- సాంస్కృతిక ఐక్యత. Telanganaలో ఆ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది బహుజన బతుకమ్మ.

బతుకమ్మ ఒక పండుగ మాత్రమే కాదు. అది:ప్రకృతి రక్షణకు ప్రతీక.మహిళా శక్తికి ప్రతినిధి.బహుజన సమాజం ఐక్యతకు గుర్తు.ఈ ఉద్యమం ఇప్పుడు "SAVE ROCK, SAVE SAND, SAVE FOREST, SAVE SOIL, SAVE NATURE - SAVE FUTURE" అనే నినాదాన్ని తీసుకుని ముందుకు సాగుతోంది. ఇది కేవలం ప్రకృతి రక్షణకే కాదు, మనిషి భవిష్యత్తు రక్షణకూ అవసరమైన యాత్ర.ప్రకృతి రక్షణ కోసం కేవలం ప్రభుత్వాలు ఇచ్చే ప్రకటనలు సరిపోవు. ప్రజలే ముందుకు రావాలి. యువత పర్యావరణ ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలి.రైతులు సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి.గ్రామీణ సంఘాలు ఇసుక, రాళ్ల దోపిడీకి వ్యతిరేకంగా నిలబడాలి.మహిళలు బహుజన బతుకమ్మ వంటి సాంస్కృతిక ఉద్యమాలను ముందుకు నడపాలి.ప్రపంచంలోని కొన్ని దేశాలు ప్రకృతిని రక్షించడానికి కొత్త పాఠాలు నేర్చుకున్నాయి. Costa Rica తన అడవులను కాపాడి పర్యాటకంలో ఆదాయం సంపాదించింది. Iceland పునరుత్పత్తి శక్తితో దేశాన్ని నడుపుతోంది. మన తెలంగాణ ఎందుకు అలాంటి మార్గాన్ని అనుసరించకూడదు?ప్రకృతి విధ్వంసం కేవలం అడవుల నష్టం కాదు. అది మన సమాజం, వ్యవసాయం, యువత, భవిష్యత్తు అన్నీ కోల్పోవడానికి సంకేతం.కాబట్టి మనందరం ఒకే స్వరం వినిపించాలి,"SAVE NATURE - SAVE FUTURE"బహుజన బతుకమ్మ ఈ స్వరానికి ప్రతీకగా నిలుస్తోంది. అది కేవలం పూల పండుగ కాదు. అది జీవన పండుగ. అది పోరాటం. అది ప్రకృతి రక్షణకై, సమాజం రక్షణకై, భవిష్యత్తు రక్షణకై పయనించే దీర్ఘ యాత్ర. తెలంగాణ సమాజం ఈ యాత్రలో భాగస్వామ్యమవ్వాలి. ఎందుకంటే - ప్రకృతిని రక్షించడం అనేది మన భవిష్యత్తును రక్షించడం మన కర్తవ్యం గా తెలంగాణ సమాజం మొత్తం సంఘటితంగా ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉంది.



మన్నారం నాగరాజు

## సిబిఐటి కళాశాలలో యాజమాన్య (బి కేటగిరి) ఎన్నారై కోటా సీట్లను మెరిట్ ప్రకారం భర్తీ చేయాలి

- బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 21:** సిబిఐటి కళాశాలలో యాజమాన్య (బీ కేటగిరి) ఎన్నారై కోటా సీట్లను మెరిట్, రిజర్వేషన్ ప్రకారం భర్తీ చేసి, ఎలాంటి అవకతవకాలు లేకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ సిబిఐటి కళాశాల యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

రుద్రావికాస్ కుటుంబాన్ని ఆదుకోండి

## అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి



**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 21:** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా రామంతాపూర్ లో జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన పద్మశాలి కులానికి చెందిన రుద్ర వికాస్ (39) కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ కుటుంబంలో రుద్ర వికాస్ తండ్రి గతంలోనే మరణించడంతో ప్రస్తుతం ఆ అత్తా కోడళ్లు ఇద్దరు వితంతువులుగా మారి కడు దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. రుద్ర వికాస్ కు 9 సంవత్సరాల బాబు, 6 సంవత్సరాల పాప ఉంది. ప్రస్తుతం ఆ కుటుంబం దయనీయ స్థితిలో ఉంది. ఆ కుటుంబానికి రూ.1కోటి ఎక్స్ గ్రేషియాతో పాటు రుద్ర వికాస్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, తల్లికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కోశాధికారి కొక్కుల దేవేందర్, ఇటె ప్రభాకర్, గంగాధర్ తిలక్, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల ఉపాధి ని దెబ్బతీసే విధంగా నూతన మద్యం పాలసీ

**- గౌడులకు రిజర్వేషన్ వల్ల గీత కార్మికులకు ప్రయోజనమేమీ లేదు కల్లుగీత సొసైటీలకే ఇవ్వాలి.**

**- మేకపోతుల వెంకటరమణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 21:** గురువారం రోజున సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర గౌరవ సలహాదారులు భూపతి వెంకటేశ్వర్లు,పెద్ది వెంకట రాములు తో కలిసి మేకపోతుల వెంకటరమణ ప్రెస్ మీట్ లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం పాలసీ లిక్కర్ కంపెనీలకు, బడా వ్యాపారులకు లాభం చేకూర్చి లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిని దెబ్బతీస్తుంది అన్నారు. 15% గౌడ్ లకు రిజర్వేషన్ వల్ల కొంతమంది గౌడు లకు ఉపయోగపడుతుంది తప్ప కల్లుగీత వృత్తి చేసే వాళ్లకి ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం వల్ల గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని కల్లుగీత కార్మిక సంఘం మరియు గౌడ సంఘాలు ఆందోళన చేయగా మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ గారి చొరవతో గత టీఆర్ఎస్ ప్రభుత్వం గౌడులకు 15% రిజర్వేషన్స్ ఇచ్చిందని అన్నారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గతంలో కంటే ఎక్కువ 25 శాతం ఇస్తామని చెప్పి ఎప్పటిలాగానే 15% ఇచ్చారు అది కూడా గతంలో వలె గౌడులకె ఇస్తామంటున్నారు. ఏ ప్రయోజనం కోసం రిజర్వేషన్స్ ఇచ్చారో అది నెరవేరదు అన్నారు. అందుకని ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన హామీ ప్రకారము 25% ఇవ్వాలి. అది కూడా కల్లుగీత సొసైటీలకే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## డివిజన్ లో పెండింగ్ వర్క్స్ కొరకు జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి ని కలిసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 21:** గురువారం రోజున హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, హిమాయత్ నగర్ డివిజన్ పెండింగ్ వర్క్స్ కొరకు జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి ని కలవడం జరిగింది, మేయర్ అక్కడే ఉన్న జోనల్ కమిషనర్ రవి కిరణ్ గారితో ఓల్డ్ కమల కమ్యూనిటీ హాల్, సంజయ్ గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్, ముత్యాల భాగ్ బస్తీ దవఖాన మెయింటెనెన్స్ వర్క్, మరియు కొన్ని ప్రాంతాల్లో సిసి రోడ్ వర్క్, తొందరగా ఫండ్స్ సాంక్షన్ చేయమని చెప్పడం జరిగింది.

# అట్టహాసంగా టీఎన్జీఓస్ బోనాల వేడుకలు

### ఉద్యోగుల సంక్షేమం కోసం అమ్మవారి బోనం సమర్పించిన నాయకులు

**మెడ్చల్ వెలుతురు ఆగస్టు 21:** మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా తెలంగాణా నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా టీఎన్జీఓస్ అధ్యక్షులు రవి ప్రకాశ్, ఆధ్వర్యంలో బోనాల వేడుకలు అట్టహాసంగా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్, అంతయ్యపల్లి లో భక్తిశ్రద్ధలతో బోనాలను నిర్వహించబడ్డాయి. పొతరాజుల ఊరేగింపులు, డప్పుల దరువులతో , కళాకారుల విన్యాసాలతో ఉద్యోగులంతా కలసికట్టుగా పాల్గొని పండుగకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు, టీజాక్ చైర్మన్ మారాం జగదీశ్వర్ ఉద్యోగుల సంక్షేమార్థం స్వయం బోనం ఎత్తి అమ్మవారికి బోనం సమర్పించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా స్థాయి



నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యోగ సంఘాల ఐక్యతను ప్రదర్శించారు. తెలంగాణ ప్రత్యేకతను చాటే బోనాల పండుగను ఉద్యోగ సంఘాలు సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం, ఉద్యోగుల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. యీ కార్యక్రమలో కస్తూరి వెంకటేశ్వర్లు (టీఎన్జీఓస్ కేంద్రసంఘం అసోసియేట్ అధ్యక్షులు), ఎం. సత్యనారాయణ గౌడ్ (కేంద్రసంఘం కోశాధికారి), లక్ష్మణ్ (సీనియర్ నాయకులు) తో పాటు, జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు స్యామ్యూల్ పాల్,కోశాధికారి శేష సాయి గిరికాంత్ వైస్ ప్రెసిడెంట్ రవి చంద్రన్, జాయింట్ సెక్రటరీలు నాగరాజ్, అశ్విని, ఆఫీస్ సెక్రటరీ ఎం.రూప, ఆర్గనైజింగ్ సెక్రటరీ చి.సుధీర్ కుమార్, ప్రచార కార్యదర్శి వి.కోండల్ రావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎన్.వినయ్ కాంత్, ఎం.డి. సజీద్ ఆర్టారి కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, మెడ్చల్, శామీర్‌పేట్, కలెక్టర్ఆఫీస్, వెటర్నరీ ఫోరం, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం, పంచాయతీ కార్యదర్శులు, సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్, చీఫ్ ప్లానింగ్ ఆఫీస్, క్లాస్-IV వంటి విభాగాల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు, నజీమా, కార్తీక్ , లింగాల అక్షయ్ , ఉమా కాంత్ , శ్రీనివాస్ , అరుణ , సత్యజ్యోతి, భాస్కర్ ,మాణిక్యం , పాటు పెద్ద సంఖ్యలో తదితరులు హాజరయ్యారు.





## మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఆడిటోరియంలో "ఒరియంటేషన్ డే 2025"






**గుండ్లపోచంపల్లి వెలుతురు ఆగస్టు 21:** మేడ్చల్ నియోజకవర్గంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఆడిటోరియంలో "ఒరియంటేషన్ డే 2025" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యారంగ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమైనవి. ఆయనతో కలిసి యువతకు మార్గనిర్దేశం చేస్తూ, యువతలో ఆశ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తూ, యువ నాయకులు డాఎం చామకూర భద్రా రెడ్డి గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ప్రత్యేకం. విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచేలా ఆయన సందేశం అందర్నీ ప్రభావితం చేసింది. విద్యార్థుల ఆకాంక్షలకు అద్భుతమైన ఆరంభంగా నిలిచిన ఈ కార్యక్రమం, వారి ప్రయాణంలో దిశానిర్దేశకంగా మారింది.

## పేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 21:** నియోజకవర్గంలో 31 కుటుంబాలకు మంజూరు అయిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, పేద కుటుంబాలు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలు కావద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం ద్వారా 1,16,000 /- రూపాయలను అందిస్తుందని, ఈరోజు 31 కుటుంబాలకు చెక్కుల పంపిణీ చేయడం ఆనందంగా ఉందని, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో నిరంతరం పర్యవేక్షించి



చెక్కుల పంపిణీ ఆలస్యం కాకుండా చూస్తున్నారని, అధికారులు కూడా నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు.

## కర్నాకటకు చెందిన కుటుంబం ఆత్మహత్య

**హైదరాబాద్,ఆగస్ట్21( వెలుతురు):** హైదరాబాద్‌లో దారుణం చోటు- చేసుకుంది. మియాపూర్‌లో ఐదుగురు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. అనుమానాస్పద స్థితిలో ఉన్న మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా స్థానికులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకున్నట్లు- పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతులను కర్ణాటక గుల్బర్గా జిల్లా సేడం మండలం రంజోలికి చెందిన లక్ష్మయ్య (60), వెంకట(55), అనిల్ (32), కవిత (24)గా గుర్తించారు. వీరితోపాటు- ఓ రెండేళ్ల చిన్నారి కూడా మృతి చెందినట్లు- పోలీసులు చెబుతున్నారు. శవాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టమ్‌కు పంపారు.

## ఎసిబికి చిక్కిన ఆర్మూర్ ఎంవిఐ అధికారి

**- లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**నిజామాబాద్,ఆగస్ట్21( వెలుతురు):** ఆర్మూర్ ఎంవీఐ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. వాహనానికి సంబంధించి చెక్‌లిస్ట్‌లో క్లియరెన్స్ కోసం ఎంవిఐ గుర్రం వివేకానంద రెడ్డి ఓ వ్యక్తి నుంచి రూ.25 వేలు డిమాండ్ చేశారు. సదరు వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం 16 మందితో కూడిన బృందం ఆర్మూర్ ఎంవిఐ కార్యాలయం చుట్టుపక్కల నిఘా ఉంచారు. ఫైళ్లు పెండింగ్ ఉన్న సదరు వ్యక్తి ఎం వి ఐ అధికారి అసిస్టెంట్. తిరుపతి వాహనం యజమానికి 25వేలు అందించాడు. అధికారి అసిస్టెంట్ ఎంవీఐకి లంచం ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. గతంలో ఏవైనా అవకతవకలు జరిగాయని పరిశీలించిన తర్వాత ఎంవిఐ అధికారి ఇంట్లో, బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. అధికారుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.




## గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు అవుతున్న స్టేట్ ఫైనాన్స్ ఎస్ ఎఫ్ సి చిల్లి గవ్వ కూడా పెండింగ్ బిల్లులు ఇవ్వపోవడం ప్రభుత్వం కక్ష సాధింపు చర్యకు పాల్పడుతుంది

### తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యాగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 21:** గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఏర్పడి 21 నెలల నుంచి స్టేట్ ఫైనాన్స్ SFC చిల్లిగవ్వ పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్యకు ప్రభుత్వం పాల్పడుతుంది తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వేచ్ఛగా గట్టిగ ప్రశ్నించాలి. ఉత్త పుణ్యానికి మాయ మాటలు చెప్పి మేనిఫెస్టో పెట్టి, మహిళలకి నెలకి 2500, స్కూటీ, దళిత బందు 12 లక్షలు , నిరుద్యోగ భృతి , పెన్షన్ పెంపు 4000, పెళ్ళికి తులం బంగారం, కౌలు రైతులకై 15 వేలు , మొత్తం 430 ం హామీలు ఇచ్చి గద్దెనెక్కాక హామీలని బస్సెక్కించి మోసం మొదలుపెట్టారు హామీలకి మంగళం పాడినారు. ఇది మోసం దగా. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కేయడమే. విద్యార్థులకి ఫీజ్ రీ ఇంబర్సుమెంట్ రెండేళ్లుగా రూపాయి లేదు కాలేజీ కి పిల్లలు ఎలా పోవాలి , సర్టిఫికెట్లు ఎట్లా ఇస్తారు కాలేజీ చదువులు ఎట్లా




మధ్యాహ్న భోజన కార్మికులకు ఎనిమిది నెలలుగా బిల్స్ పెండింగ్ లో ఉంచేస్తే వాళ్ళు భోజనం ఎలా పెడతారు ఆలోచించండి పంచాయతీ కార్మికులకు నెల జీతం నాలుగునెలల కోసారి , ప్రభుత్వ ఉద్యోగుల ఐదు DA లు పెండింగ్ , GPF లు పెండింగ్ , మూడు దశాబ్దాలుగ సర్వీస్ చేసి రిటైర్ అయితే రెండేళ్లుగా రిటైర్ బెనిఫిట్స్ కూడా ఇవ్వకుండా వారి గోస పుచ్చుకుంటున్నారు. సగం ఋణమాఫీ అలానే ఉంచేశారు , రైతు భరోసా 15K ఇవ్వాల్సింది 12K కి కుదించారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటివరకు చనిపోయిన రైతులకి భీమా పైసల్ ఇవ్వలేదు రైతుల భీమా కట్టలేదు పంట భీమా పక్కన పెట్టేసారు ఆరోగ్యశ్రీ బిల్స్ రెండేళ్లుగా పెండింగ్ లోనే ఉంచేశారు. ప్రయివేట్ లో పేదలకి చికిత్సకి లక్షలు యడికెళ్ళి తేవాలి? నిరుద్యోగుల కొరకు ఉద్యోగ క్యాలెండరు అమలు కాలేదు.ఉచిత బస్సు వలన గరీబు ఆటో వాలా లని రోడ్డున పడేసారు. గత ప్రభుత్వ హయం లో SC ST లకి డ్రైవర్ కమ్ ఓనర్ T Pride స్కిం ని అర్ధాంతరము గా తీసేసారు. ఇది చాల ఘోరం. హైడ్రా పేరుతొ గరీబోళ్ల ఇళ్ళని కూలగొట్టినారు కానీ బడాబాబుల ఇల్లు ముట్టలేదు చట్టం అందరికి కాకుండా గరీబోళ్లకే కాటేస్తుందా ? సర్పంచుల పదవీ కాలం పూర్తయి పద్దెనిమిది నెలలు దాటింది. అధికారం లోకి వచ్చిన మొదటినెలలోనే బిల్స్ ఇస్తా అని మాట మర్చి వందల మంది పేద మధ్యతరగతి సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు అయినా కనికరం లేదు కాంట్రాక్టర్ లు ఇప్పటికి రెండు సార్లు సచివాలయం లో ఆర్థిక శాఖ , Dy cm కార్యాలయాల్ని ముట్టడించి కమిషన్లలు ఇస్తేనే బిల్స్ ఇస్తున్నారని చెప్పినా ఇప్పటికి చర్యలు లేవు బిల్స్ లేవు. బాసర సరస్వతి మాత గుడి , SRSP బోటింగ్ పర్యాటక అభివృద్ధి కొరకు గత ప్రభుత్వం ఇచ్చిన యాబై కోట్ల నిధుల్ని వెనక్కి లాక్కోవడం సిగ్గుచేటు. చాల వరకు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేవు టీచర్లు కూడా లేరు అవన్నీ పక్కన పెట్టి 200 కోట్లు ఒక్కో young India స్కూల్స్ పెట్టటం కమిషన్ల కొరకు తప్ప వేరేది కాదు సరే మరీ 119 నియోజకవర్గాల్లో నిర్మించాల్సిన యంగ్ ఇండియా సమీకృత integrated schools ని సగం చోట్ల మాత్రమే చేపట్టటం Brs bjp mla లు ఉన్నచోట్ల పక్కన పెట్టటం పలు అనుమానాలకు తావిస్తోంది. గత ప్రభుత్వం లో చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణాల్ని అక్కడే ఆపేసి కాంట్రాక్టర్ లకి బిల్స్ ఇవ్వకుండా ప్రజలకి వైద్యం అందకుండా చేయడం సిగ్గుచేటు. అంగన్వాడీ , ఆశా వర్కర్లకు వేతన సవరణ చేసి ఉద్యోగ జీవిత ఆరోగ్య భద్రత గాలికొదిలేశారు. గ్రామాల్లో సర్పంచి ఎంపీటీసీ జడ్పీటీసీ లు లేరు. మున్సిపాలిటీలలో చైర్మన్ లు లేక పాలన లేక ప్రజలు అల్లాడుతున్నారు. అన్ని రంగాల్ని పక్కన పెట్టేసి తమకి కమిషన్లు వచ్చే వాటిని మాత్రమే ముందు చేసుకుంటూ ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రజా పాలనా అని చెప్పి డబ్బాలు కొట్టుకుంటూ ఉంటె అన్యాయాల్ని అక్రమాల్ని ఎవరైనా ప్రశ్నిస్తే సోషల్ మీడియా లో పోస్ట్ చేస్తే చివరికి అక్రమ అరెస్టులు చేస్తూ ఇది ప్రజాపాలన కాదు అరాచక పాలన అని నిరూపిస్తున్నారు. ఈ తీరు మారాలి. ప్రజల ఓట్లతో నమ్మకముగా ఎన్నుకొన్న ప్రభుత్వాలు జవాబుదారీ తనముగా ఉండాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంపాకర్ నాగయ్య కేశ బోయిన మల్లయ్య మన్నె పద్మా రెడ్డి నరసింహ గణేష్ బీరప్ప అమరేందర్ రెడ్డి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 21**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట యందు 2025-26 విద్యా సంవత్సరానికి వాణిజ్యశాస్త్రంలో అతిధి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్ లో ఒక పోస్టు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. ఈ పోస్టుకు గాను సంబంధిత సబ్జెక్టు పిజీలో జనరల్ , బి.సి అభ్యర్థులు 55 శాతం మార్కులు మరియు ఎస్సీ ఎస్టీలు అయితే 50% మార్కులు ఉన్నవారు అర్హులని మరియు ఎంపిక లో నెట్, సెట్ పీహెచ్డీ లతో పాటు బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలవారు ఈ నెల 23 వ తేదీ సాయంత్రం మూడు గంటల లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు 25వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాల ఆవరణలో ఉంటాయని తెలిపారు.

# రామన్నపేట నియోజకవర్గ సాధనకు ఉద్యమించాలి.

**- దాసరి మల్లేశం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 21**

రహదారి బంగ్లాలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో దాసరి మల్లేశం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గ సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గతంలో నియోజకవర్గ సాధనకు ఢిల్లీ నేతలను కలిసి ఏర్పాటుకు ప్రయత్నాలు చేయడం జరిగింది. రామన్నపేట నియోజకవర్గానికి పూర్వవైభవం తీసుకువచ్చే విధంగా అన్ని పక్షాలు కలిసి వచ్చి ఉద్యమించవలసిన సమయం ఆసన్నమైంది. రాజకీయాల కతీతంగా అందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములై సాధించే వరకు అహర్నిశలు కృషి చేయాలని, రామన్నపేట నియోజకవర్గం 1952 లో ఏర్పడి నియోజకవర్గం వారు ఎమ్మెల్యేలు, మంత్రులుగాగా కొనసాగడం జరిగింది. నియోజకవర్గం పునర్విభజన కార్యక్రమం దేశవ్యాప్తంగా సర్వే జరుగుచున్నది. ఈ అవకాశం డిసెంబర్ 2026 వరకు ఒక నివేదిక పంపే అవకాశం ఉన్నందున ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత వాసినిగా మీ అందరిని కలుపుకొని ఢిల్లీ వరకు ఈ పోరాటాన్ని తీసుకెళ్లి నియోజకవర్గం సాధించే వరకు విశ్రమించనని తెలిపారు. రామన్నపేట రైల్వే స్టేషన్ లో గతంలో నిలిపిన రైళ్ళను మల్ల యధావిధిగా నిలుపుదల కొనసాగించేందుకు, ఈ ప్రాంత వాసులతో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మళ్ళీ అట్టి రైళ్లను నిలిపే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ కన్నేకంటి వెంకటేశ్వరాచారి, కొమ్ము యాదయ్య ,సిందం లింగయ్య, కట్కూరి బిక్షపతి, కూనూరు సుధాకర్, నకిరేకంటి సుదర్శన్, గుండాల అంజయ్య, ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్, శుభకోటి శశి, కృష్ణా చారి, ఊట్కూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం

**- ఇది తమ భూభాగమంటూ కొత్త వాదన**

**- తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ**




**న్యూఢిల్లీ,ఆగస్ట్21( వెలుతురు):**

లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం తెలపడంతో పాటు, ఇది తమ భూభాగమంటూ కొత్త వాదనను తెరపైకి తెచ్చింది. అయితే భారత విదేశాంగ శాఖ దీనిని తిప్పికొట్టింది. ఈ వాదనలో నిజలం లేదని తెలిపింది. భారత్- చైనాల మధ్య వివాదాలు పరిష్కరించుకునే దిశగా ఇరుదేశాలు అడుగులు వేస్తున్న క్రమంలో లిపులేఖ్ ప్రాంతం మీదుగా వాణిజ్య సరిహద్దులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. దీనిపై నేపాల్ అభ్యంతరం తెలిపింది. కాగా, భారత విదేశాంగ శాఖ దీనిపై స్పందిస్తూ ఈవిషయంలో నేపాల్ వాదనలు అసమగ్రంగా ఉన్నాయని స్పష్టంచేసింది. మహాకాళి నదికి తూర్పున ఉన్న లింపియాధుర, లిపులేఖ్, కాలాపాణిలు తమ దేశంలో భాగమని నేపాల్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లోక్ బహదూర్ ఛెత్రి పేర్కొన్నారు. తమ మ్యాప్‌లోను ఇదే స్పష్టమవుతుందని వాదించారు. ఇప్పటికే ఈవిషయాన్ని చైనా ప్రభుత్వానికి కూడా తెలియజేశామన్నారు. భారత్- నేపాల్‌ల మధ్య ఉన్న సరిహద్దు సమస్యను దౌత్యపరమైన చర్చలతో పరిష్కరించుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నేపాల్ వాదనలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి జైశ్వాల్ తీవ్రంగా స్పందించారు. 'లిపులేఖ్ ద్వారా భారత్- చైనాల మధ్య సరిహద్దు వాణిజ్యం తిరిగి ప్రారంభించడంపై నేపాల్ అభ్యంతరం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈవిషయంలో మా వైఖరి స్థిరంగా, చాలా స్పష్టంగా ఉంది. లిపులేఖ్ ద్వారా మా వాణిజ్యం 1954లో ప్రారంభమై.. కొన్ని దశాబ్దాల పాటు- సాగింది. ఆ తర్వాత పలు కారణాల వల్ల ఇటీ-వల దానికి అంతరాయం కలిగింది. ఇప్పుడు తిరిగి దాన్ని ప్రారంభించాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి' అని పేర్కొన్నారు. నేపాల్ ప్రాదేశిక వాదనలను సమర్థించలేమన్నారు. దాని వాదనలపై ఎలాంటి చరిత్రాత్మక ఆధారాలు లేవన్నారు. కృత్రిమంగా చేపట్టిన సరిహద్దు మార్పులను తాము అంగీకరించబోమని ఉద్ఘాటించారు. ఈ సమస్యను దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. వివాదాల పరిష్కారం కోసం చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో భేటీ- అయ్యారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపారు. అనంతరం లిపులేఖ్, షిప్కి లా, నాథు లా మార్గాల ద్వారా వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించాలని, ఇందుకు ఇరుదేశాలు అంగీకరించాయంటూ ఓ ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. లిపులేఖ్, కాలాపానీ, లింపుయాదురా ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటూ నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. నాటి కేపీ శర్మ వోలీ ప్రభుత్వం దీనిపై తీర్మానం చేయడంతో పాటు-.. పార్లమెంటులో ఆమోదముద్ర కూడా వేసింది. అయితే భారత్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. నేపాల్ వాటిని బేఖాతరు చేసింది.

# భూ ప్రపంచం ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది.

**- ప్రజా కళాకారులు ఉంటారు**

**- ప్రజావాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న**




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 21**

తేనెతో నిండిన తియ్యటి పండ్లు ప్రజానాట్యమండలి కళాకారులని, నిస్వార్థంగా, నిస్వార్థంగా ప్రజాకళను బ్రతికిస్తున్నారని ప్రజావాగయకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు.ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రెండోరోజు జరిగిన వీధి నాటకోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తరాలు మారిన ప్రజా కళాకారుల స్వరాలు మారవని ఈ భూ ప్రపంచం ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని, పోరాటము ఉంటుందని, పోరాట ఆయుధాలుగా మలిచే కళారూపాలు ఉంటాయని,వ్యాఖ్యానించారు. ప్రాణం పోయినా ప్రజా కళారూపాలు ఆపని శబ్ద రష్మీ ఆశయాల సాధన కోసం మనమందరము ఎందుకు పోవాలని పిలుపునిచ్చారు. పాటతో నైజాం నవాబు గుండెల్లో తూటాల పేలిన సుద్దాల హనుమంత నడయాడిన నేల రామన్నపేట ప్రజా కళాకారులతో నేడు పునీతమైందని ఇలాంటి మహోన్నతమైన ప్రజా కళారూపాల ప్రదర్శన నిర్వహించడం ప్రజా కళాలను నిజంగానే బ్రతికించడం అని అన్నారు. తాను ప్రజాప్రతినిధిగా ఎన్నడూ ఫీల్ కాలేదని ప్రజా కలలే తనను ప్రజా ప్రతినిధిగా చేశాయని ఈ పదవి ప్రజా కళాకారులకే అంకితం అని ప్రతి కళాకారుడి గొంతుక వినిపించడం కోసమే శాసనమండలిలో అడుగుపెట్టానని తెలియజేశారు. అనంతరం ప్రజానాట్య మండలి కళాకారుల వీధి నాటకాలు ప్రజల్ని ఆకర్షించాయి. అది నాదే ఇది నాదే,ఆడపిల్ల ఒగ్గు కథ,రైతు బతుకు హరే రామ రామా,హరి అనే సామాజిక నాటకాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు వేముల ఆనంద్, కట్టా నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవారి గోవర్ధన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్,ఈర్లపల్లి ముత్యాలు, దేశపాక రవి కుమ్మరి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై కళారూపాలే పోరాట ఆయుధాలుగా మలుచుకోవాలి.

**- ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్**

**- రెండవ రోజు కొనసాగిన ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు**




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 21**

పాలకులు ప్రజావ్యతిరేక విధానాలపై కళారూపాలను పోరాట ఆయుధంగా మలచుకొని ప్రజానాట్యమండలి కళాకారులు ముందుకు పోవాలని,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్ పిలుపునిచ్చారు.రామన్నపేటలో ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు రెండవ రోజు స్థానిక ఎం ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రతినిధి మహాసభలో మాట్లాడుతూ నాటి స్వాతంత్ర ఉద్యమ కాలం నుండి నేటి ప్రజా ఉద్యమాల వరకు ప్రజానాట్యమండలి ముఖ్యమైన పాత్ర అని అన్నారు. అలా కల కోసం కాదు కాసుల కోసం కాదు ప్రగతి కోసం ప్రజల కోసం అంటూ ముందుకు పోదు ప్రభుత్వాలు అవలంబించే స్వార్ధ బుద్ధి విధానాలపై అనునిత్యం పోరాడుతూ కళారూపాల ద్వారా ముందుకు పోతుంది. సమాజంలో జరుగుతున్న అంతరాలు అసమానతులపై మూఢత్వపు జాడ్యాలపై, అనేక అంశాలపై స్పందిస్తూ ప్రజల్ని చైతన్యం చేస్తుంది. ప్రజానాట్యమండలి. గ్రామాల్లో కలనే జీవన వృత్తిగా చేసుకొని జీవిస్తున్న వృత్తి కళాకారుల రక్షణ కోసం ప్రభుత్వాల చొరవ తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. జానపద వృత్తి కళాకారులకు పెన్షన్ గుర్తింపు కార్డులు అందించి ఆరోగ్య భద్రత కల్పించాలని, కళాకారుల సంక్షేమం కోసం బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహాసభలో జానపద భృతి కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా వ్యాప్తంగా దశల వారి ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవారి గోవర్ధన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమ్మరి శంకర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటెపాక శివకుమార్, ఈర్లపల్లి ముత్యాలు, శ్రావణి, సిరిపంగి శ్రీరాములు, కందుల హనుమంతు, దేశపాక రవి, గంటపాక శ్రీకృష్ణ మేడి పృథ్వి, మేడి ముకుంద, తుర్కపల్లి నరేష్, పుట్టల ఉదయ్ కుమార్, సబిత, చెడుబుద్ధి ప్రశాంత్, నకిరికంటి సురేష్, బర్రె మధు, మేడి వెంకన్న, మేడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బడి అంటే గుడి లాంటిది.. ఊరందరి గుడి బడి మాత్రమే..

**- ప్రతి ఒక్కరు కుటుంబం కోసం కాకుండా సమాజం కోసం కూడా ఆలోచన చేయాలి**

**- పేదవాడికి సహాయం చేయాలనే సామాజిక బాధ్యత ఉన్నప్పుడే సమాజంలో పేదరికం ఉండదు**

**- ప్రతి మండల కేంద్రంలో మొదటి విడతగా ఏడు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తా**

**- మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజగోపాల్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదు**

**- గట్టుప్పల్ లో సరస్వతి శిశు మందిర్ భవన ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు**






**గట్టుప్పల్ వెలుతురు ఆగస్టు 21:**

మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల కేంద్రంలో సరస్వతీ శిశు మందిర్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సరస్వతి శిశు మందిర్ భవనాన్ని కార్పొరేట్ స్థాయిలో కట్టించిన ఇడెం శ్రీనివాస్ గారిని ప్రత్యేకంగా అభినందించారు... ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయాలనే తపన ఉండాలని కుటుంబం కోసమే కాకుండా సమాజం కోసం కూడా ఆలోచన చేసినప్పుడే సమాజంలో పేదరికం అనేది ఉండదన్నారు.. భగవంతుడి ఆశీర్వాదం వల్ల ఆర్థికంగా బలంగా ఉండి సమాజానికి సేవచేసే శక్తి ఉండి కూడా సమాజ సేవ చేయకపోవడం నా దృష్టిలో నేరమన్నారు... సహాయం చేయాలంటే వందల కోట్ల రూపాయలు అవసరం లేదని సాయం చేయాలన్న మనసు బుద్ధి ఉండాలి అన్నారు.. ధనవంతులు, మేధావులు, చదువుకున్న వారు పేదల పక్షాన పని చేయాలని అప్పుడు పేదలకు కష్టాలు ఉండవన్నారు...



బడి అంటే గుడి లాంటిదని గ్రామాలలో ఒక్కొక్క కులానికి ఒక గుడి ఉంటుందని కానీ ఊరందరి గుడి బడి అన్నారు... మొదటి విడతగా ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తానని, ప్రభుత్వం ద్వారా కొందరు వ్యక్తుల సహాయ సహకారాల ద్వారా అభివృద్ధి చేసుకుందామన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజగోపాల్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ ఆదర్శం నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమన్నారు....

# భూమి లేని వ్యవసాయ కూలీలందరకి ఇందిరమ్మ అత్మీయ భరోసా అందించాలి

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**హనుమకొండ వెలుతురు ఆగస్టు 21:**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు లో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, వివక్షను విడనాడాలని దళిత బహుజన ఫ్రంట్( డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారంనాడు హన్మకొండలోని సుందరయ్య భవన్ లో దళిత బహుజన ఫ్రంట్, తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో భూమిలేని వ్యవసాయ , ఉపాధి హామీ కూలీలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని రౌండ్ టెబుల్ సమావేశాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఈ సమావేశానికి డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అధ్యక్షత వర్గంగా కొనసాగిన సమావేశంలో ముఖ్య అథిదిగా పాల్గొన్న డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ భూమి లేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామని బడ్జెట్ లో 1200 కోట్లను కేటాయించి కేవలం 50 కోట్లను మాత్రమే కూలీలకు చెల్లించారన్నారు. 2025 జనవరి 10 న రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ విడుదల చేసిన జీఓ 42 ప్రకారం భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేలను రెండు విడతలుగా చెల్లిస్తామని ప్రకటించారని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో 20 రోజులు పని చేసిన కూలీలకు చెల్లిస్తామని షరతు విధించిందన్నారు. ఈ మేరకు జనవరి లో గ్రామ సభలు పెట్టి 4.97,545 మంది భూమి లేని వ్యవసాయ కూలీలుగా పథకానికి అర్హులుగా గుర్తించగా మరో రెండు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.దాదాపు 7 లక్షల మంది కూలీలకు మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 400 కోట్లు అందించాల్సి వుండగా జనవరిలో కేవలం 83,887 మంది కూలీలకు మొదటి విడత రూ 6000 వేల చొప్పున 50 కోట్లు చెల్లించి ప్రభుత్వం చేతులు ఎత్తేసిందన్నారు. హనుమకొండ జిల్లాలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి 10,202 మంది భూమిలేని వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలను ఎంపిక చేసి కేవలం 593 మందికి మొదటి విడత ఆర్థిక సహాయం అందజేశారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రెండవ విడత జూలై నెలలో చెల్లించాల్సి వుండగా అ ఊసే ఎత్తడం లేదన్నారు . ప్రభుత్వం రైతు భరోసా 8వేల కోట్లు రైతులకు చెల్లించి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించకుండా ఇందిరమ్మ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఆత్మను వంచన చేస్తు కూలీలకు అన్యాయం చేస్తున్నారన్నారు.రాజ్యాంగం అమలు లోకి వచ్చిన జనవరి 26 న అర్భాటాంగా ఈ పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం మాటల్లో రాజ్యం రక్షణ అంటూ చేతల్లో రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందన్నారు. AIKS జిల్లా కార్యదర్శి చుక్కయ్య మాట్లాడుతూ ప్రభుత్వ హామీ ప్రకారం వ్యవసాయ కూలీ కుటుంబాల అందరికి ఇందిరమ్మ అత్మీయ భరోసాను సాధించుకునేందుకు దశల వారిగా ఐక్య ఉద్యమం చేపడుతామని తెలిపారు. ఈ సమావేశంకు డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అధ్యక్షత వర్గం వహించగా, ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్,డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కర్ణాకర్,ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మెన్ మాదాసి సురేష్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత,జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ,నాయకులు దుర్గం పుష్పలత,కౌసల్య, సుదర్శన్,మోరే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరం

**- సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.. సిద్దం.ఉజ్వల్ రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 21:**
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందని పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలోగల డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి నివాసంలో కోహీర్ మండలం మనియార్ పల్లీ గ్రామానికి చెందిన బి.బుజ్జమ్మ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా రూ. 60 వేల చెక్కును స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వారు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డికీ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి లకు చెక్కులు పొందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ అబ్దుల్ ముబీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్షద్ జమా పటేల్, శ్రీకాంత్ రెడ్డి, అక్బర్, జుబెర్, అశ్విన్ పాటిల్, అరుణ్, నరేష్ బబ్లూ, బి.మల్లికార్జున్, ఇమామ్ పటేల్, మహ్మద్.గౌసోద్దీన్, నర్సింహా యాదవ్, మనియార్ పల్లీ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్, మోహీన్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి గాజుల అలంకరణ



**వెలుతురు నారాయణఖేడ్ ఆగష్టు 21 :**
నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ చక్ర లలితా అంబికా దేవి ఆలయంలో శ్రావణ మాస చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి 10 వేల ఎనిమిది గాజులతో అలంకరణ కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పంతులు, భక్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కుంకుమార్చన, సహస్ర స్తోత్రం పారాయణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కావున ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## తూప్రాన్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్యక్రమం




**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగష్టు 21:**
గురువారం నాడు 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య వివిధ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో వాటర్ లో క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం జరిగిందని పట్టణంలో ఇంటింటికీ నల్లా కనెక్షన్ సర్వే చేసి ఆన్లైన్ చేయడం జరిగిందని,తూప్రాన్ పట్టణంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టీసీ బస్టాండ్ లో అలాగే తూప్రాన్ పట్టణంలో ముఖ్య కూడలిలో బ్లీచింగ్ చల్లడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. 14వ వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహణ కల్పించడం జరిగిందని వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పడం జరిగిందని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్దాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు.

## మెదక్ ఖజానా శాఖ సహాయ సంచాలకులుగా అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగష్టు 21:-**
మెదక్ జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులుగా అనిల్ కుమార్ మరాటి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలశారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు అనిల్ కుమార్ మరాఠి మాట్లాడుతూ ఖజానా శాఖ కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సిబ్బందితో సమన్వయంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ మరాఠీకి ఖజానా శాఖ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కోశాధికారి ఎస్ వేణుగోపాల్,జూనియర్ అకౌంటెంట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా పనుల జాతర- 2025 కార్యక్రమం ప్రారంభం

**-జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు**



**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగష్టు -21:-**
మెదక్ జిల్లాలో నేడు ప్రభుత్వ ఆదేశానుసారం 492 గ్రామపంచాయతీలలో పనులు జాతర 2025 కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు పూర్తి కావాల్సిన పనులకు శంకుస్థాపనలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శాసనసభ్యులు,శాసన మండల సభ్యులు,పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని అలాగే లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం,స్వచ్ఛభారత్ మిషన్,గ్రామీణ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టబోయే పనులు ఏకకాలంలో అన్ని గ్రామాలలో ప్రారంభించడం అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. పనుల జాతరలో భాగంగా ఈరోజు కొత్త పనులను ప్రారంభించడానికి ముఖ్యంగా పశువుల పాకలు,గొర్రెల షెడ్లు,కోళ్ల ఫామ్ షెడ్లు,పొలం బాటలు,గ్రామపంచాయతీ మరియు అంగన్వాడీ భవనాలు,ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు,సెగ్రిగేషన్ షెడ్లు,గ్రామీణ రహదారులు,పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు,శాసన మండలి సభ్యులు అలాగే పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని,ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా సంబంధిత అధికారులు మరియు సిబ్బందికి సూచించారు.



## సిపిఎస్ రద్దు గురించి ఆగస్టు 23న తపస్ నిరసన

**మెదక్ వెలుతురు ఆగష్టు 21:**
సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానం అమలు చేయాలని తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆగష్టు 23న పాఠశాలల్లో నల్ల బ్యాడ్జిలతో నిరసన, తహసిల్దార్లకు వినతి పత్రం, కలెక్టర్ కు వినతి పత్ర సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సి పి ఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానం అమలు చేస్తామని ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, శ్రీధర్ రెడ్డి, మెదక్,కొల్చారం, నార్సింగి మండలాల అధ్యక్షులు నరేందర్,సిద్దు,స్వామి లు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధితో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగష్టు 21**
ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం బాబా నగర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి



గృహం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక



శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గడ్ పూర్ గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించి మందుల నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వైద్యులు, సిబ్బంది వృద్ధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకునేలా వారికి అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. చిన్న గోపాలపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యాబోధన తో పాటు విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ర్యాలీ గ్రామంలోని ఎస్.సి. కాలనీలో జ్వరం బారిన పడిన 10 మంది నివాసం ప్రాంతాలను హౌసింగ్ పి.డి. బన్సీలాల్ తో కలిసి పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, నీటిని కాచి చల్లార్చి వడపోసి త్రాగే విధంగా ప్రజలకు వివరించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**- దేవయ్య, సిఐ తాండూర్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగష్టు 21**
భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం తెలంగాణ రాష్ట్ర పోలీసుల వెబ్సైట్లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్లైన్ ద్వారా సేకరించిన సమాచారం కేవలం మండపం నిర్వహణ, భద్రతా ఏర్పాట్ల కొరకు మాత్రమే. ఈ సమాచారం ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు శాఖకు సులువుగా ఉంటుంది. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేస్తుంది, అనుమతి పొందిన తర్వాతే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేస్తున్నాము.

ఆన్లైన్లో దరఖాస్తు చేయు విధానం:

అధికారిక లింక్: https://policeportal.tspolice.gov.in/

పైన ఇచ్చిన లింక్ను క్లిక్ చేసి, అందులో ఈ క్రింది వివరాలను పూర్తిగా నమోదు చేయాలి:

దరఖాస్తుదారుని వివరాలు

విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం మరియు పోలీస్ స్టేషన్ పరిధి విగ్రహం మరియు మండపం ఎత్తు కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు చిరునామా

విగ్రహ ప్రతిష్ట తేదీ మరియు నిమజ్జనం చేసే తేదీ, సమయం, ప్రదేశం

నిమజ్జనానికి ఉపయోగించే వాహనం వివరాలు

మండప నిర్వాహకులు మరియు వాలంటీర్ల పూర్తి వివరాలు గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పాటించవలసిన నియమ నిబంధనలు గణేష్ మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదే.

మండపాలకు వినియోగించే విద్యుత్ నీ సంబంధిత శాఖ వారి అనుమతితో తీసుకోవాలి. అలాగైతే ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించడానికి వీలవుతుంది. వినాయక విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడు మరియు అదే విధంగా, నిమజ్జనానికి తీసుకువెళ్తున్నప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతీ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం నిర్దేశించిన



సమయానికే నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాలకు, మరియు ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బంది కలగని ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత యజమాని లేదా ప్రభుత్వ శాఖల నుండి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యుల వివరాలు వారి ఫోన్ నెంబర్లను మండపం వద్ద కనిపించేలా ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లను వినియోగించరాదు. మండపాల్లో మరియు శోభాయాత్ర సందర్భంగా డీజే (DJ)లను ఏర్పాటు చేయడంపై పూర్తి నిషేధం విధించబడింది. గణేష్ మండపం వద్ద 24 గంటలు ఇద్దరు వాలంటీర్లు పర్యవేక్షణలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు, వాటిని నియంత్రించడానికి వాలంటీర్లను నియమించాలి. అగ్ని ప్రమాదాల నివారణకు ముందుజాగ్రత్త చర్యగా మండపం దగ్గర రెండు బకెట్ల నీళ్లు, రెండు ఇసుక బస్తాలు, మరియు ఫైర్ ఎక్స్టింగ్విషర్ (Anti-Fire Equipment) ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం లేదా పాటలు పెట్టడం పూర్తిగా నిషేధం. ప్రతీ మండపం వద్ద విధిగా ఒక "పాయింట్ పుస్తకం" ఏర్పాటు చేయాలి. పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో సూచనలు వ్రాసి సంతకం చేస్తారు. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే, తక్షణమే డయల్ 100కు గానీ లేదా స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లను, వదంతులను నమ్మవద్దు. ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు అధికారులకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలి. పండుగ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు వారికి సహకరిస్తూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నవరాత్రులు మరియు శోభాయాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్ఐ కిరణ్ కుమార్ తాండూర్ పీఎస్, MPDO శ్రీనివాస్, AE జాన్ విద్యుత్ శాఖ మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టభద్రుల ఎం.ఎల్.సి. సిహెచ్.అంజిరెడ్డి



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21**
జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను నిజామాబాద్ - కరీంనగర్ -ఆదిలాబాద్- మెదక్ నియోజకవర్గం పట్టభద్రుల ఎం.ఎల్.సి. సిహెచ్.అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## వేలాల స్టాక్ యార్డ్ నుండి ఇసుక బజార్ కు ఇసుక తరలించేందుకు అనుమతి మంజూరు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21**
జిల్లాలోని జైపూర్ మండలం వేలాల స్టాక్ యార్డ్ లో ఉన్న ఇసుకను టి.జి.ఎం.డి.సి. సాండ్ బజార్ కు తరలించేందుకు అనుమతి మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేలాల స్టాక్ యార్డులో ఉన్న 20 వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలను టి.జి.ఎం.డి.సి. సాండ్ బజార్ కు కేటాయించడం కొరకు సమర్పించిన ప్రతిపాదనలను ఆమోదించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఇసుక బజార్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, నిరంతర వర్షపాతం కారణంగా జిల్లాలో ఇసుక సేకరణలో అంతరాయం ఏర్పడిందని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ముతక ఇసుక అవసరం ఉన్నందున జిల్లాకు పంపిన ప్రతిపాదన మేరకు, నీటిపారుదల శాఖ, టి.జి.ఎం.డి.సి. జిల్లా రికార్డుల ప్రకారం, ప్రస్తుతం వేలాల స్టాక్‌యార్డ్‌లో అందుబాటులో ఉన్న సుమారు 20 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను కేటాయించి రవాణా చేయడానికి అనుమతించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21**
జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో చేపట్టిన బాలసదనం భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవనం నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు నిర్మాణ పనులపై ప్రత్యేక పర్యవేక్షణ జరిపి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21**
ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

- మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం
- రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో అభివృద్ధి
- పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు
- డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీ
- మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పు
- వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ...నాలా చట్టానికి ఆమోదం
- కేబినేట్ వివరాలు వెల్లడించిన యంత్రి పార్థసారథి



**అమరావతి,ఆగస్ట్21( వెలుతురు):**
మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. 51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లికింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది. చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్‌డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికార భాషా సంఘం పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పునకు ఆమోదం తెలిపింది.జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీకి ఆమోదం తెలపగా.. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది కేబినెట్.. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది..కేబినెట్ నిర్ణయాలను మీడియాకు మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ.. 4.0 ప్రతిపాదనకు కేబినెట ఆమోదం తెలిపింది అన్నారు.. వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రిసైక్లింగ్ కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం అమోదించిడం జరిగిందని.. దీని ద్వారా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఉపయోగపడ నుందని వెల్లడించారు.. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినేట్ ఆమోదం తెలిపిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. ఇక, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాల కోసం మార్పు చేసే నాలా చట్టాన్ని రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. భూ మార్పిడి ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆ ప్రాంత అభివృద్ధి కి వినియోగించాలి... గుంటూరులోని మున్సిపల్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి 33 సంవత్సరాలు లీజుకు ఇవ్వడానికి, ఎకరానికి 1000 రూపాయల చొప్పున దీన్ని 99 సంవత్సరాలు పాటు- పొడిగించుకునే వెసులుబాటు- కల్పిస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.. 44 ప్యాకేజీ ప్రకారం అమరావతిలో పనులనే బిడ్డర్ల కు ఇవ్వటం కోసం ఆమోదం లభించింది.. అమరావతి రాజధాని చుట్టూ ఉన్న 25 గ్రామాల పరిధిలో రాజధాని తో సమానంగా ఇన్ఫాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ఆమోదం తెలిపారు.

## అందుకే ఆయన విశ్వంభరుడు

- అన్న చిరుకు పవన్ జన్మదిన శుభాకాంక్షలు



**అమరావతి,ఆగస్ట్21( వెలుతురు):**
అన్నింటినీ భరించే శక్తి తన సోదరుడు, నటు-డు చిరంజీవి సొంతమని, అందుకే ఆయన విశ్వంభరుడు అని ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విజయాన్ని వినమ్రతతో, అపజయాన్ని సవాలుగా స్వీకరించే పట్టు-దల ఆయన్నుంచే నేర్చుకున్నానని తెలిపారు. శుక్రవారం చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు చిరంజీవిగా ప్రేక్షకులను రంజింపచేసి ధ్రువ తారగా వెలుగొందుతున్న మా అన్నయ్యకు ప్రేమ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన తమ్ముడిగా పుట్టడం అదృష్టమైతే.. ఆయన కష్టాన్ని చిన్నప్పటి నుంచి చూస్తూ పెరగడం ఒక గొప్ప అనుభవం. వెల కట్టలేని జీవిత పాఠం. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన చిరంజీవి ఒక అసాధారణ వ్యక్తిగా విజయాలు సాధించి ఎల్లలు దాటి కీర్తిప్రతిష్ఠలు సాధించడం నాకే కాదు.. నాలాంటి ఎందరికో స్ఫూర్తి. చిరంజీవి కీర్తికి పొంగిపోలేదు, విమర్శలకు కుంగిపోనూ లేదు. పితృ సమానుడైన అన్నయ్యకు, మాతృ సమానురాలైన వదినకు భగవంతుడు సంపూర్ణ ఆయుస్సుతో కూడిన ఆరోగ్య సంపదను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నా అని పవన్ పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ తమ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. ఫొటోలు షేర్ చేసింది. చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని 'విశ్వంభర' టీమ్ అభిమానులకు కానుక ఇచ్చింది. ఆ మూవీ గ్లింప్స్‌ను తాజాగా రిలీజ్ చేసింది. వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు, 'మెగా 157' (వర్కింగ్ -టైటిల్) పేరును శుక్రవారం ప్రకటించనున్నారు. ప్రత్యేక వీడియో రానుంది. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రమిది.

# సింహం సింగిల్‌గానే వస్తుంది

- మా పోటీ డీఎంకెతోనే
- బిజెపి తమిళనాడుకు చేసిందేమీ లేదు
- మధురై సభలో నటుడు విజయ్ సింహగర్జన



**చెన్నై,ఆగస్ట్21( వెలుతురు):**
ఒక్కడినే వస్తా.. ఒక్కడినే పోరాడతా.. అడవిలో నక్కలు, తోడేళ్లు, జంతువులు ఎన్నో ఉంటాయి.. కానీ సింహం ఒంటరిగా ఉంటుంది.. ఒంటరిగా పోరాడుతుంది.. ఇది.. నటుడు, తమిళగ వెట్రి కజగం (టీ-వీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్ భారీ బహిరంగ సభలో ఉగ్రూతలూగించిన డైలాగ్. పార్టీ ఏర్పాటు- చేసిన తర్వాత పెట్టిన రెండో మహానాడులో విజయ్ స్పీచ్ కు సభ దద్దరిల్లిపోయింది. వచ్చే ఎన్నికల్లో ఏదో చేసేలా ఉన్నాడు.. అనుకునేలా గురువారం ఏర్పాటు- చేసిన భారీ బహిరంగ సభ సాగింది. తమిళగ వెట్రి కజగం పార్టీ రెండో మహానాడు తమిళనాడు మధురై జిల్లాలో లక్షలాది జనసందోహం నడుమ జరిగింది. ఈ సభకు దాదాపు 4 లక్షల మంది అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ చేసిన స్టేట్ మెంట్స్ తమిళ రాజకీయాల్లో హీట్ పుట్టిస్తున్నాయి. తమకు బీజేపీ, డీఎంకే రెండూ శత్రువులేనని స్పష్టం చేశారు విజయ్. బీజేపీ ఐడియాలజీ పరంగా శత్రువైతే.. డీఎంకే రాజకీయ శత్రువు అని అన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే వస్తానని.. పొత్తు కోసం ప్రయత్నించే వారికి క్లారిటీ- ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పోటీ- డీఎంకేతోనేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో తను ఏ నియోజకవర్గం నుంచి పోటీ- చేస్తారో ముందే ప్రకటించారు విజయ్. మధురై ఈస్ట్ అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగనున్నట్లు- అనౌన్స్ చేశారు. మధురై జిల్లాలో ఉన్న పది స్థానాల్లో ఎక్కణ్నుంచైనా పోటీ- చేస్తానని.. టీ-వీకే క్యాడర్ మిగతా 234 నియోజకవర్గాల్లో పోటీ- చేయాలని.. టీ-వీకే కు ఓటు- వేస్తే అది తనకు ఓటేసినట్లేనని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. డీఎంకే అధ్యక్షులు, సీఎం స్టాలిన్ పై విజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడు ప్రజలను స్టాలిన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి మహిళలను, ప్రభుత్వ ఉద్యోగులను, ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. 2026 ఎన్నికల్లో డీఎంకేను గద్దె దించాలని కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ, బీజేపీలపై విజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమిళనాడు ప్రజల అవసరాలను, కష్టాలను అర్థం చేసుకోవడంలో బీజేపీ విఫలమైందని అన్నారు. మరోవైపు ఏఐఏడీఎంకే పార్టీ ప్రస్తుత నాయకత్వం కారణంగా కేడర్ అసంతృప్తితో ఉందని మండిపడ్డారు. బీజేపీ కనుసన్నల్లో పార్టీని నడుపుతండటంతో కేడర్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఎంజీ రామచంద్రన్ ఏర్పాటు- చేసిన పార్టీ పరిస్థితి ఇలా కావడానికి కారణం ఆ పార్టీ నేతల అసమర్థతేనని విమర్శించారు. టీ-వీకే ప్రాధాన్యతలేంటో చెప్పారు ఆ పార్టీ అధ్యక్షులు విజయ్. మహిళలు, బాలికలు, వృద్ధుల క్షేమమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. యువకులు, రైతులు, కూలీలు, మత్స్యకారులు, వయోవృద్ధులు.. ఇలా అందరి సంక్షేమం కోసం తాము అధికారంలోకి వస్తామని చెప్పారు.

# రెవెన్యూ శాఖకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు

- ఢిల్లీలో వచ్చేనెల 20న ప్రదానం

**అమరావతి,ఆగస్ట్21( వెలుతురు):**
ఏపీ రెవెన్యూ శాఖ రెండు విభాగాల్లో 2025 ఏడాదికి గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులను కైవసం చేసుకుంది. ఆన్ లైన్ కోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్, రీసర్వే 2.0కు అవార్డులు లభించాయి. వచ్చే నెల 20 వ తారీఖున ఢిల్లీలో జరిగే ప్రతిష్టాత్మక స్కోచ్ సమ్మిట్ లో అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. ఏపీ రెవెన్యూ శాఖకు జాతీయ స్థాయిలో గౌరవం దక్కడం సంతోషాన్ని కలిగించిందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన రెవెన్యూ శాఖను తిరిగి బలోపేతం చేసే దిశగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశరలో అమలు చేసిన వినూత్న సంస్కరణల ఫలితంగా ఈ 2 స్కోచ్ అవార్డులు దక్కాయి అనడంలో సందేహ లేదన్నారు. గత 14 నెలలుగా రెవిన్యూ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. క్షఈః÷ూ (ఆన్‌లైన్ కోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)ను ప్రారంభించి రెవెన్యూ కోర్టు వ్యవహారాలను డిజిటలైజ్ చేసి కేసుల పరిష్కారంలో పారదర్శకత, వేగం పెంచామన్నారు. రెవెన్యూ కోర్టుల్లో కేసుల పెండెన్సీని తగ్గించామన్నారు. పౌరులకు సలభమైన యాక్సిస్ కల్పించామన్నారు. ఈ సిస్టమ్ కారణంగా అధికారుల సమయ పాలనలో బాధ్యత పెరిగిందన్నారు. పౌరులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గిందన్నారు. రాష్ట్ర స్థాయి పాలసీ మానటరింగ్ కు విశ్లేషణాత్మక డేటా లభ్యమౌతుందన్నారు. ముఖ్యంగా గత వైకాపా హయాంలో తప్పులతడకగా జరిగిన రీసర్వే 1.0 ద్వారా తలెత్తిన భూవివాదాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు . రీ సర్వే జరిగిన గ్రామల్లో గ్రామసభలు నిర్వహించగా 2 లక్షల 80 వేల అర్జీలు వచ్చాయన్నారు. వాటన్నింటినీ పరిష్కరించామన్నరు. రీ సర్వే 2.0లో ఎటు-వంటి తప్పిదాలకు అస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా పక్కా ప్రణాళికా యుతంగా రీ సర్వేను చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి ఒక్కొ బ్లాక్ లో 200 నుండి 250 ఎకరాల వరకు రీ సర్వే చేస్తున్నామన్నారు. ఒక్కొ బ్లాక్ కు ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్వో, ఒక విఆర్ ఏను ఇచ్చామని, ఆ బ్లాక్ లో ఉన్న రైతులందరితో కలిపి ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు- చేశామని చెప్పారు. రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తున్నామని, సర్వే చేసే ముందు అందరికీ నోటీ-సులు ఇచ్చి వారికి ముందుగానే సమాచారం ఇస్తున్నామని తెలిపారు. రీ సర్వే 2.0ను 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. రెవెన్యూ పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలకు స్కోచ్ అవార్డులు నిదర్శనమన్నారు. రెవిన్యూ శాఖ అధికారులు, సిబ్బంది చేసిన కృషి ఫలితమే ఈ అవార్డులు అని సగర్వంగా తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్, సీసీఎల్ఏ జయలక్ష్మి, సర్వే శాఖ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ప్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

**- ఇంట్లో పంచాయితీని బయట చూపిస్తున్నారు**

**- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ఫైర్**



**బెల్లంపల్లి, ఆగస్టు21( వెలుతురు):**

మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్-బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కృత్రిమ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. యూరియా ఇచ్చేది రాష్ట్రమా? కేంద్రమా? కేటీఆర్ చెప్పాలన్నారు. యూరియా ఎవరిస్తారో వారికే మద్దతు అంటే అర్థం ఏంటి? అని కేటీఆర్‌ను వారు ప్రశ్నించారు.

# వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల వివరాలతో నివేదిక

**- అధికారులతో సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి ఆదేశం**

**హైదరాబాద్,ఆగస్ట్21( వెలుతురు):**

ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదల వల్ల ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని దెబ్బతిన్న రోడ్ల వివరాలపై నివేదిక రూపొందించాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. రోడ్ బ్రీచెస్ సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేట్ రోడ్స్, పంచాయితీ రోడ్స్,పలు కల్వర్టులు,మైనర్ బ్రిడ్జిల స్థితిగతుల వివరాలు అడిగిన మంత్రి వాటి లైఫ్ టైమ్ నమోదు చేయాలని సూచించారు. పూర్తి శిథిలావస్థకు చేరిన వాటి స్థానంలో కొత్తగా నిర్మించేందుకు ప్రపోజల్స్ తయారు చేయాలన్నారు. సుమారు 1000 కోట్ల వరకు ఆర్ అండ్ బి శాఖ రోడ్లు దెబ్బతిన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో గురువారం నాడు ఆర్ అండ్ బి శాఖ పై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,ప్రభుత్వ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,ఈఎన్సి జయ భారతి,సి.ఈ రాజేశ్వర్ రెడ్డి,ఎస్.ఈ ధర్మారెడ్డి పలువురు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.అతి కొద్ది రోజుల్లోనే హ్యామ్ విధానం ద్వారా మెరుగైన,నాణ్యమైన రోడ్లు వేసుకోబోతున్నామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. త్వరలో టెండర్ పక్రియ పూర్తి చేసుకొని, ఈ సీజన్ వర్షాలు తగ్గుముఖం పెట్టగానే పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం పూర్తి ప్రణాళిక బద్దంగా వెళ్తుందని చెప్పారు. కేంద్రం నుండి క్లియరెన్స్ రావాల్సిన కఇ ప్రాజెక్ట్స్ పై ఆరా తీసిన మంత్రి వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. తాను ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కేంద్ర పరిధిలోని ప్రాజెక్ట్స్ పై మాట్లాడానని, రాష్ట్ర ప్రభుత్వం తరుపున విజ్ఞప్తులు కూడా ఇచ్చామని వాటిపై ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి గుర్తు చేశారు. ఖానాపూర్ నుండి బెల్లాం,ఉట్నూర్ నుండి గుడి అత్నూర్ రోడ్ మార్గం పై మంత్రికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు వినతి పత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించారు.

# మూసీ సుందరీకరణ పేరుతో దోపిడీ

**- మరోమారు రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్, ఆగస్ట్21(వెలుతురు):**

మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు మండిపడ్డారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు- చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు గత ప్రభుత్వం తీసుకొచ్చిందన్న ఆయన.. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ.1,100 కోట్లతో ఆమోదం తెలిపినట్టు- గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు- తెలిపారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు- ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. మూసీ అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ.1.50లక్షల కోట్లకు పెంచి దోపిడీకి పాల్పడుతోందని కేటీ-ఆర్ ఆరోపించారు. ప్రజాధనం దోపిడీని కచ్చితంగా అడ్డుకుంటామన్నారు.

# విశ్వంభర గ్లింప్స్ విడుదల

**హైదరాబాద్,ఆగస్ట్21( వెలుతురు):**

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'. తాజాగా ఈ సినిమా గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. చిరంజీవి సరసన త్రిష, ఆషికా రంగనాథ్ నటించారు. కునాల్ కపూర్ ముఖ్య భూమిక పోషించారు. బాలీవుడ్ తార మౌనిరాయ్ ప్రత్యేక గీతంలో మెరవనున్నారు. రానుంది. ఆగస్ట్ 22 మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా 'విశ్వంభర' మెగా బ్లాస్ట్ గ్లింప్స్‌ను గురువారం సాయంత్రం విడుదల చేశారు.

# పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా

**- బీహార్ సర్ వ్యవహారంతో చర్చలకు మంగళం**

**- విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం**



**న్యూఢిల్లీ,ఆగస్ట్21( వెలుతురు):**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నెలరోజుల ఈ సమావేశాలు ఆరంభం నుంచి కీలకమైన చర్చలకు వీల్లేకుండా, అత్యంత కీలకమైన ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా ముగిశాయి. సెషన్ జులై 21న ఆరంభం అయింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సంబంధిత ఓటర్ల జాబితా సవరణల (సర్) అంశం ఆది నుంచి అంతం వరకూ వివాదాస్పదం అయింది. ఈ సర్ పక్రియ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లచోరీ జరిగిందని, దీనిపై ముందుగా చర్చ జరగాల్సిందే నని కాంగ్రెస్ సారథ్యంలో ఆప్ మినహా ఇతర పార్టీలు ఒక్కటిగా నిలిచి పట్టుపట్టాయి. అయితే ఎన్నికల సంఘం వ్యవస్థాగత అంశం. పైగా దీనిపై విచారణ ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ప్రస్తావన కుదరదని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఉభయ సభలు దాదాపుగా ప్రతి రోజు వాయిదా పడుతూ వచ్చాయి. సభ్యుల నినాదాలు, పరస్పర ఆరోపణల నడుమ చివరికి వాకౌట్ల మధ్యనే ప్రభుత్వం 14 బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో 12 బిల్లులకు ఆమోదం దక్కింది. అత్యంత కీలమైన బిల్లులు కూడా ఆమోదం పొందాయి. దేశంలో ఆన్‌లైన్ గేమ్స్, సంబంధిత యాప్స్‌పై నిషేధ బిల్లు , సముద్ర జలాల రవాణా సంబంధిత బిల్లు ఆమోదం పొందాయి. రెండు సభలలోనూ సర్ ఎటు-వంటి చర్చకు వీలులేకుండా అజెండాలకు అడ్డం పడింది. గురువారం చివరి రోజున ఉదయం 11 గంటలకు ముందుగా లోక్‌సభ ఓ సారి సర్ అంశంపైనే వాయిదా పడింది. తరువాత 12 గంటకు కూడా ఇదే పరిస్థితి సాగింది. మధ్యాహ్నం తరువాత స్పీకర్ ఓం బిర్లా లాంఛనపూర్వకంగా ఈ సెషన్ ముగింపు ప్రసంగం చేసి తరువాత సభ నిరవధిక వాయిదా విషయాన్ని ప్రకటించారు. ఇక ఎగువసభ రాజ్యసభ కూడా చివరి రోజున కూడా సర్ వివాదంపై గందరగోళం నడుమ నిరవధికంగా వాయిదా పడింది. సభలో అంతకు ముందు గందరగోళం నడుమ ఎటు-వంటి చర్చ లేకుండానే ఆన్‌లైన్ గేమ్స్ నిషేధం బిల్లు ఆమోదం పొందింది. పలు కీలక విషయాలపై చర్చకు వీల్లేకుండా పోయిందని ఇది బాధాకరం అని రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సభ ఈ విధంగా సాగినందుకు బాధపడుతూ నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు- తెలిపారు. అయితే విపక్షాల తీరును స్పీకర్ ఓంబిర్లా తప్పు పట్టారు. చర్చలకు అవకాశం లేకుండా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు

# ఎమ్మెల్యేల తీరుపై చంద్రబాబు ఆగ్రహం

**- అడ్డగోలుగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరిక**

**- ఎమ్మెల్యేలతో మాట్లాడే బాధ్యత మంత్రులకు అప్పగింత**

**అమరావతి,ఆగస్ట్21( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నేతలు ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేంది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలే అడ్డగోలుగా వ్యవహరిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో క్రిమినల్ మాఫియా ఒకటి తయారైందని ధ్వజమెత్తారు. వీళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలను పిలిపించి వెంటనే మాట్లాడాలని సూచించారు సీఎం చంద్రబాబు. ఉదయం కేబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కూడా పలు జాగ్రత్తలను మంత్రి లోకేష్ సూచించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయం మంత్రులు లోకేష్ దగ్గర ప్రస్తావించారు. ఇలా రోడ్డు మీద పడి దాడి చేయడం ఏమిటని లోకేష్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు కూడా చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం బాగా జనంలోకి వెళ్లాయని తెలిపారు .పులివెందుల మనం గెలిచిన విషయం కూడా ప్రజల్లోకి వెళ్లిందని.. కానీ ఈ సమయంలో ఎమ్మెల్యేలు ఇలా చేస్తే అది ఎక్కువగా జనంలోకి వెళ్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు అందరినీ కట్టడి చేయాలని లోకేష్ చెప్పుకొచ్చారు. వీరిని కట్టడి చేయాల్సిన బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. లేడీ డాన్ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెరోల్ ఇచ్చే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనితకి దిశానిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు పెరోల్ కోసం సిఫార్సు చేసిన విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సునీల్ పేరును లోకేష్ ప్రస్తావించారు. అందుకనే ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఈ నెల 23వ తేదీన మంత్రులు, కొంతమంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ- అవుతారని వెల్లడించారు. జిల్లా పార్టీ కమిటీ-లు, ఇతర కమిటీ-ల నియామకంపై ఈ భేటీలో చర్చిస్తారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# లిక్కర్ కేసులో కీలక పరిణామం

**- రాజ్ కసిరెడ్డి ఆస్తులు సీజ్**



**అమరావతి,ఆగస్ట్21( వెలుతురు):**

లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి చెందిన మరిన్ని విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసులో కెసిరెడ్డి సహా పలువురు నిందితులు, పలు సంస్థలకు చెందిన రూ.62 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోల ద్వారా ఇప్పటికే అనుమతులు ఇచ్చింది. తాజాగా.. మరో రూ.13 కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను జప్తు చేసేందుకు సీఐడీకి అనుమతులు జారీ చేసింది. వైకాపా హయాంలో అక్రమ మద్యం అమ్మకాలతో వచ్చిన ముడుపుల ద్వారా పలు చోట్ల తన కుటు-ంబ సభ్యులు, బంధువుల పేరిట రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్టు- సీఐడీ విచారణలో తేలింది. వీటిని సీజ్ చేసేందుకు అనుమతించాలని సీఐడీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరడంతో అనుమతి మంజూరు చేసింది. అక్రమ మద్యం వ్యాపారం నుంచి సంపాదించిన మొత్తం రాజ్ కెసిరెడ్డి పేరిట తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దామెరపల్లె, మాచన్ పల్లి గ్రామాల పరిధిలోని పలు సర్వే నెంబర్లలో రూ.కోట్ల విలువ చేసే 27.06 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు- డాక్యుమెంట్లతో సహా సీఐడీ ఆధారాలు సేకరించింది. వివిధ ప్రాంతాల్లో కూడబెట్టిన ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ. 13 కోట్లు- కాగా.. మార్కెట్ విలువ ప్రకారం రూ.వంద కోట్ల పైనే ఉంటుందని సీఐడీ వర్గాలు చెబుతున్నాయి. ఆస్తుల సీజ్‌కు ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో కెసిరెడ్డి రాజశేఖరెడ్డి ఆస్తులు అటాచ్‌మెంట్ చేయాలని కోరుతూ విజయవాడలోని స్పెషల్ ఏసీబీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి ముందు సిట్ అధికారులు పిటిషన్ వేయనున్నారు. కోర్టు తగిన విచారణ జరిపిన అనంతరం ఆస్తుల అటాచ్ మెంట్‌కు ఆదేశాలు జారీ చేసే అవకాశాలున్నాయి.

## ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు జగన్ నిర్ణయం

**- దీనిపై రెండో ఆలోచన లేదు: బొత్స**

**రాజమండ్రి,ఆగస్ట్21( వెలుతురు):**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మద్దతు ప్రకటించారు.. ఈ విషయమై రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు-.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది..

అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కూడా దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని కోరారు. ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ- అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే..

# జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

**- గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ**



**న్యూఢిల్లీ,ఆగస్ట్21( వెలుతురు):**

తెలంగాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టులో మరోసారి చుక్కెదురైంది. జిహెచ్ఎంసి పరిధిలో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఎంపిలు, ఎంఎల్ఎలు, జర్నలిస్టు తదితర సొసైటీల తరఫున ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రా సహా మొత్తం 8 మంది వాదించారు. 2008లో కేటాయింపులు జరిపి నిర్మాణాలు కూడా చేపట్టారని ఇప్పుడు వేరే చోటు-కు వెళ్లలేరంటూ వాదిం చారు. కరుణ, దయతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగ స్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనాన్ని కోరారు. రూ.8 నుంచి 30 వేల జీతాలుండే జర్నలిస్టుల్ని రూ.2.5 లక్షలు (జీతాలు, అలవెన్సులు) పొందే ఎంపిలు, ఎంఎల్ఎలులు, ఐఎఎస్‌లతో సమానంగా చూస్తున్నారని వాదించారు. జర్నలిస్టులది ప్రత్యేక తరగతి అని, ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పనిచేస్తారని కోర్టుకు విన్నవించారు.అయినా ధర్మాసనం పట్టించుకోలేదు.

## ఇండియా కూటమి తీరు దారుణం

**- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**




**న్యూఢిల్లీ,ఆగస్ట్21( వెలుతురు):**

లోక్ సభలో ఇండియా కూటమి వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ సవరణను దేశమంతా స్వాగతిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే కాంగ్రెస్ ఎందుకు బాధపడుతోందని ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర పార్టీల కోసం ఈ బిల్లు తీసుకురాలేదని, అన్ని పార్టీలకు వర్తించేలా బిల్లు తీసుకొచ్చామని కిషన్ రెడ్డి అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మద్దతు ఎవరడిగారని నిలదీశారు. చైనా, ఉక్రెయిన్ నుంచి రావాల్సిన యూరియా కొంత ఆలస్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అడిగినా అడగపోయినా యూరియా ఇస్తామని తెలియజేశారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రాల ఆదాయం తగ్గకుండా చూడాలి: భట్టి



**న్యూఢిల్లీ,ఆగస్ట్21( వెలుతురు):**

రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ వాటా ప్రకారం జరగడం లేదని అన్నారు. ఢిల్లీలో జిఎస్టి సమావేశంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆదాయాలు పడిపోకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతినే ప్రమాదం జరుగుతుందని తెలియజేశారు. దేశ ఆదాయ వృద్ధిలో రాష్ట్రాల కృషి గణనీయమని, జిఎస్టి రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగినదే అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జాతీయ ఆదాయం తగిన వాటా రావడం లేదని విమర్శించారు. పరిహార సెస్సు కొనసాగించి.. ఆదాయాన్ని పంచాలన్న భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## చెన్నూరు ఎస్‌బిఐలో లక్కీ భాష్కర్ తరహా మోసం

**మంచిర్యాల,ఆగస్ట్21( వెలుతురు):**

లక్కీ భాస్కర్ మూవీ తరహాలో చెన్నూరు ఎస్బిఐ బ్యాంక్ క్యాషియర్ లక్కీ భాస్కర్ లాగ మారి రూ. 80 లక్షల నగదు, రూ. 2 కోట్లు- విలువ చేసే గోల్డ్ తో జంపయ్యాడు. ఈ ఘటన మంచిర్యాల చెన్నూరు లోని ఎస్ బీ ఐ బ్రాంచి 2 బ్యాంక్ లో చోటుచేసుకుంది. విషయం బయటకు పొక్కడంతో అధికారులు విచారణ చేపట్టారు. చెన్నూరు పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ 2 లో అవకతవకలు జరిగినట్లుగా గుర్తించారు.. గత నెల నుంచి లాకర్ తాళాలు తనవద్దే పెట్టుకున్న బ్యాంకు క్యాషియర్ నరిగె రవీందర్.. ఉదయం నుండి బ్యాంకును లోపల నుండి మూసి వేసి పోలీసులు, బ్యాంక్ అధికారులు విచారణ చేపట్టారు. క్యాషియర్, బ్యాంక్ మేనేజర్ పాత్ర ఉన్నట్లు- గుర్తించారు. ఆడిట్ కొనసాగుతున్నట్లు- సమాచారం.



# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి నామినేషన్

**- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే**

**న్యూఢిల్లీ,ఆగస్ట్21( వెలుతురు):**
విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ– ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు– ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు– తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# లైంగిక వేధింపుల ఆరోపణల్లో

**- యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి రాజీనామా**



**తిరువనంతపురం, ఆగస్టు21( వెలుతురు):**
మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు మరోసారి కలకలం రేపాయి. ఓ యువ రాజకీయ నాయకుడు తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ నట, మాజీ జర్నలిస్ట్ రిని ఆన్ జార్జ్ ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే, ఆ నాయకుడు ఎవరన్నది ఆమె క్లారిటీ ఇవ్వలేదు. బీజేపీ మాత్రం ఆ యువ రాజకీయ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాహుల్ మమ్కూతతిల్‌గా తెలిపింది. ఈ ఆరోపణలతో రాహుల్ కేరళ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామాపై ఎలాంటి ఒత్తిడీ లేదని, వ్యక్తిగత బాధ్యతగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఒక్క ఏడాదిలోనే లక్ష ఫిర్యాదులు

**న్యూఢిల్లీ, ఆగస్టు21( వెలుతురు):**
భారతీయ రైల్వేలో ప్రయాణికుల సమస్యలు ఇటీవలే కాలంలో సర్వసాధారణమైపోయాయి. రైళ్లలో అందించే ఫుడ్ నాణ్యతకు మొదలు, టాయిలెట్స్‌లో నీళ్ల కొరత వరకూ ఏటా పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందుతుంటాయి. అయితే, రైళ్లలోని టాయిలెట్స్, వాష్ బేసిన్‌లలో నీళ్లు రావట్లేదని 2022–23లో ఏకంగా లక్షకుపైగా ఫిర్యాదులు వచ్చినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడించింది. అందులో దాదాపు 34 శాతం కేసులు పరిష్కరించినట్లు పేర్కొంది. సుదూరం ప్రయాణించే రైళ్లలో పరిశుభ్రతకు సంబంధించి 2018–19 నుంచి 2022–23 వరకు భారతీయ రైల్వే పనితీరుపై కాగ్ నివేదిక రూపొందించింది. ఇందులో 2022–23 ఏడాదిలోనే రైళ్లలోని టాయిలెట్‌లు, వాష్ బేసిన్‌లలో నీళ్లు లేవట్లేదంటూ దాదాపు 1,00,280 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. అందులో 33,937 కేసులను సకాలంలో పరిష్కరించినట్లు తెలిపింది. నిర్దేశిత స్టేషన్లలో నీరు నింపడంలో వైఫల్యం కారణంగానే ఈ సమస్య తలెత్తుతున్నట్లు కాగ్ తన నివేదికలో వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను కాగ్ పార్లమెంట్‌కు బుధవారం అందించింది.

# యూరియాపై ఎందుకీ దోబూచులాట

**- వ్యవసాయ విధానంపై స్పష్టత ఏదీ**
**- సేంద్రియ వ్యవసాయం చర్యలేవీ**



**హైదరాబాద్,ఆగస్ట్21( వెలుతురు):**
యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతుంటే ప్రభుత్వం బాధ్యతాయుత ప్రకటన చేయడం లేదు. లేఖలు రాసినా స్పందించడం లేదు. ఇదేదో తమకు సంబంధించిన వ్యవహారం కాదన్న విధంగా మౌనంగా ఉన్నారు. తెలంగాణలో ఇటీవలి వరకు బిజెపి నేతలు ఎదురుదాడి చేశారు. తగినంతగా యూరియా సరఫరా చేసినా బ్లాక్ మార్కెట్‌కు తరలించారని విమర్శలు చేశారు. ఇంతగా బాధ్యతా రహితంగా ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసం. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రాష్ట్రంలో ఎరువుల కొరత పాపం ముమ్మాటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీలదే. ఎరువులను కొందరు కాంగ్రె స్ నాయకులు బ్లాక్ మారెట్‌లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలి. 70 లక్షల మంది తెలంగాణ రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే బీజేపీలు నేతలు మాట్లాడక పోవడం దారుణం. ఎరువుల కొరతపై కేం÷–రం స్పష్టత ఇవ్వాలి. రెండు నెలలుగా తెలంగాణలోని ఏ పల్లె చూసినా రైతుల దయనీయ పరిస్థితి కనిపిస్తున్నది. ఎరువుల కోసం చాంతాడంత లైన్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ నిలబడి రైతులు అవస్థలు పడుతున్నారు. యూరియా కోసం దుకాణాల ముందు మహిళా రైతులు రాత్రంతా పడిగాపులు పడే పరిస్థితికి వచ్చింది. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. కేవలం యూరియా కొరతతోనే అన్నదాతలు పడిగాపులు పడుతుంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యమో తెలియాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమం గానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకే సరిపోతుంది. ప్రతి ఎకరాకు కౌలు 10 వేల నుంచి 25 వేల రూపాయల వరకు భూమి యజమానులకు చెల్లించవలసి వస్తుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం మంచిగా అయినప్పటికీ ధరలు రాక నష్టపోతు న్నారు. వర్షాలు లేని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభి స్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేక పోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి.

# అదుపులోకి రాని బంగారం ధరలు


**యధావిధిగా ధరల దోబూచులాట**

**న్యూఢిల్లీ,ఆగస్ట్21( వెలుతురు):**
దేశంలో బంగారం ధరలు దూసుకుపోతున్నాయి. పెరిగేప్పుడు తారాజువ్వలా పెరుగతూ..తగ్గినప్పుడు తాబేలు నడకలా తగ్గుతున్నాయి. మొత్తంగా ట్యాక్స్ తగ్గినప్పుడు అమాంతంగా తగ్గినట్లు తగ్గినా పెరుగుదల మాత్రం ఆగడం లేదు. దీంతో బంగారం సామాన్యులకు అందుబాటులో లేదనే చెప్పాలి. ఇప్పటికే 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. లక్ష దాటేసింది. అయితే గతకొన్ని రోజుల క్రితం తులం బంగారం ధర ఏకంగా రూ. 92–94 వేలమార్క్‌కు చేరువై దడ పుట్టిచ్చిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో తులం బంగారం ధర రూ. లక్ష దాటడం ఖాయం అంటూ వార్తలు కూడా వచ్చాయి. అవే ఇప్పుడు నిజం అయ్యాయి. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,140గా ఉంది. 22 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం ధర రూ. 91,790గా ఉంది. ఇక కిలో వెండి ధర రూ.1,14,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర కూడా స్వల్పంగా తగ్గి రూ.37,220కు చేరుకుంది.



# మేట్టూరుకు జలకళ

**చెన్నై,ఆగస్టు21( వెలుతురు):**
డెల్టా జిల్లాలకు సాగుజలాలను, ప్రజలకు తాగునీటిని అందించే మేట్టూరు జలాశయం ఈ యేడాదిలో ఐదోసారి పూర్తిస్థాయిలో నిండింది. దీంతో ఆ జలాశయం 16 క్రస్ట్‌గేట్లను తెరచి జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. నైరుతి రుతుపవన ప్రభావిత వర్షాల కారణంగా కర్ణాటకలోని కబిని, కృష్ణరాజసాగర్ డ్యాంలలో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకోవడంతో ఆ డ్యాంల నుంచి విడుదలయ్యే అదనపు జలాలు మేట్టూరు జలాశయంలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ డ్యాం నుంచి డెల్టా జిల్లాలకు సాగుజలాలను జూన్ 12న ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విడుదల చేశారు. ఆ సమయంలో డ్యాంలో ముప్పావుశాతం మేరకు నీటి నిల్వలు ఉన్నాయి. ఆ తర్వాత జూన్ 29న తొలిసారిగా పూర్తి స్థాయిలో (120 అడుగులు) జలాలతో నిండింది. అటు పిమ్మట జూలై 5న రెండోసారి, జూలై 25న నాలుగోసారి పూర్తిస్థాయిలో నీటిమట్టం నమోదైంది. ఆ తర్వాత రెండువారాలపాటు నీటిమట్టం క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో కావేరి నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రస్తుతం భారీగా వర్షాలు కురవడంతో పాటూ కర్ణాటకలోని జలాశయాలలో నీటిమట్టం విపరీతంగా పెరిగింది. దీంతో ఆ డ్యాంల నుంచి భారీ పరిమాణంలో అదనపు జలాలను విడుదల చేయడంతో మేట్టూరు డ్యాంలో నీటిమట్టం క్రమంగా పెరుగుతూ వచ్చింది. మంగళవారం ఈ డ్యాంలో నీటిమట్టం 117.45 అడుగులకు చేరింది. బుధవారం ఉదయం 8గంటలకు నీటిమట్టం 120 అడుగులకు పెరిగింది. ప్రస్తుతం డ్యాంలోకి 1,08,529 క్యూసెక్కుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి 90 వేల క్యూసెక్కులను చొప్పున జలాలను దిగువకు వదులుతున్నారు. మేట్టూరు డ్యాం నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకోవడంతో కావేరి నదిలో ఎవరూ స్నానం చేయకూడదని అధికారులు ఆంక్షలు విధించారు.



# లొంగిపోయిన మావో అగ్రనేతలు

**హైదరాబాద్,ఆగస్ట్21( వెలుతురు):**
మావోయిస్ట్ అగ్రనేతలు లొంగిపోయారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎదుట ఇద్దరు సెంట్రల్ కమిటీ– మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు సీనియర్ స్టేట్ కమిటీ– సభ్యురాలు కాకరాల సునీత సీపీ ఎదుట లొంగిపోయారు. ఆమె తండ్రి, ఒక విప్లవ రచయితల సంఘం నాయకుడిగా పని చేసినట్లు– పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలును సీపీ వెల్లడించారు. వరవరరావు, గద్దర్ లాంటి విప్లవకారులు వారి ఇంటికి వస్తుండటంతో సునీత మావోయిస్టుల సిద్ధాంతాల వైపు మొగ్గు చూపారు. ఆమె 1986లో పీపుల్స్ వార్ పార్టీలో ఉన్నారు. 1986 ఆగస్టులో టీ–ఎల్ఎన్ చలం గౌతమ్ అలియాస్ సుధాకర్‌ను వివాహం చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో సెంట్రల్ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1992లో నల్లమల అడవుల్లోకి వెళ్లారు. 2001లో ఏవోబీ ప్రాంతానికి, 2006లో దండకారణ్యానికి బదిలీ అయ్యారు. చెన్నూరి హరీశ్ అలియాస్ రమణ కూడా గురువారం లొంగిపోయారు. ఆయన పదో తరగతి చదువుతున్నప్పుడు ఏటూరునాగారం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో మావోయిస్టు సిద్ధాంతానికి ఆకర్షితులయ్యారు. 2024లో ఏసీఎంగా పనిచేశారు. వీరిద్దరూ ఎన్నో ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నారు. జనజీవన స్రవంతిలో పాల్గొనడం మంచి పరిణామం అని సీపీ తెలిపారు. మావోలు జనజీవితంలోకి రావాలని, హింసను వీడాలని అన్నారు.

# లైన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

**న్యూఢిల్లీ, ఆగస్టు21( వెలుతురు):**
ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు2025 ఎట్టకేలకు పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు. విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

# భారత్‌తో వాణిజ్య సంబంధాలు మెరుగుపర్చుకోవాలి

**- అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ**

**న్యూఢిల్లీ, ఆగస్టు21( వెలుతురు):**
భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఇండియాను స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు. న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో నిక్కీ హేలీ వ్యాఖ్యలకు ప్రాధానత్య సంతరించుకున్నది. విదేశాంగ విధానంలో ట్రంప్ సర్కారు కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు. చైనాను అధిగమించే ఉద్దేశంలో.. భారత్‌తో వాణిజ్య రిలేషన్‌ను దెబ్బతీసుకోవద్దు అని ఆమె సూచించారు. రష్యా నుంచి ఇంధనం ఎగుమతి చేసుకుంటుందన్న ఆరోపణపై భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే. భారత్‌తో వాణిజ్య బంధానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆ దేశంతో సంబంధాలను పెంచుకోవాలని ఆమె తెలిపారు. ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని ఢీకొడుతున్న భారత్‌పై ఆంక్షలు విధించడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆమె అన్నారు. చైనాతో వాణిజ్య బంధాన్ని తెంపుకున్న సమయంలో.. అమెరికాకు ఇండియా కీలకం అవుతుందని హేలీ పేర్కొన్నారు.

https://epaper.velthuru.com

వెలుతురు




# విశ్వంభర మరోమా వాయిదా

## వచ్చే ఏడాదికి మార్చినట్లు చిరు వెల్లడి

మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడింది. వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా వి.ఎఫ్.ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ- విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. క్వాలిటీ- ఔట్‌పుట్ తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు- పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్టు చిరంజీవి స్వయంగా చెప్పుకొచ్చారు. మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. 'మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం, స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల దర్శకుడు చెప్పుకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్‌తో అద్భుతమైన సెట్స్ వేసి చిత్రీకరణ జరుపుతున్నట్టు- చిత్రబృందం వెల్లడించింది. ప్రతీ సన్నివేశం గొప్ప విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడి ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అందుకే ఇది చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత విజువల్‌గా రిచ్ సినిమా అవుతుందని భావిస్తున్నారు. చిరంజీవికి జోడీగా త్రిష నటించగా, మరో కీలక పాత్రలో ఆషికా రంగనాథ్ కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నప్పటికీ, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు- ఇతర భాషలలో కూడా విడుదల కానుంది.







# విశ్వంభర వాయిదాతో అనిల్‌లో ఆనందం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న విశ్వంభర సినిమా రిలీజ్ డేట్ వాయిదా పడడంతో అనిల్ రావిపూడికి కలసి వచ్చిందన అంటున్నారు. 2026 సమ్మర్ లో దీన్ని రిలీజ్ చేస్తున్నామన్నారు. వీఎఫ్ ఎక్స్ భారీగా ఉందని.. అందుకే డిలే అవుతుందన్నారు. అనిల్ రావిపూడితో తీస్తున్న మెగా 157 మూవీ తర్వాతనే ఇది రాబోతోంది. మొన్నటి వరకు దానికంటే ముందే వస్తుందనే ప్రచారం ఉండేది. ఇప్పుడు రాకపోవడంతో అనిల్ రావిపూడికి పండగే. ఎందుకంటే తన సినిమా ముందే విడుదలవుతుందని భావిస్తున్నారు. ఆయన సినిమా వచ్చే సంక్రాంతికి ప్లాన్ చేస్తున్నారు. ఎందుకంటే తన సినిమా కంటే ముందు విశ్వంభర వచ్చి పెద్ద హిట్ అయి ఉంటే ఆ ప్రెషర్ అంతా అనిల్ మీద ఉండేది. విశ్వంభర కంటే అనిల్ సినిమా పెద్ద హిట్ కావాలనే ఒత్తిడి ఉండేది. కచ్చితంగా మెగా 157తో పెద్ద హిట్ ఇవ్వాలని మెగా ఫ్యాన్స్ నుంచి ఒత్తిడి వచ్చేది. ఎలా చూసినా అనిల్ కు ఇబ్బందే. ఇప్పుడు విశ్వంభర తన సినిమా తర్వాత వస్తోంది కాబట్టి ఎలాంటి టెన్షన్ లేకుండా తన సినిమాను రిలీజ్ చేసుకోవచ్చు. అనిల్ సినిమా ఏ మాత్రం హిట్ అయినా అది విశ్వంభరకు కలిసొస్తుంది. విశ్వంభర మార్కెట్ ఇంకా పెరుగుతుంది. కాబట్టి అనిల్ కు ప్రశంసలే తప్ప విమర్శలు రావన్నమాట.

# అనిల్, చిరు కాంబినేషన్ మూవీ

## మన శివశంకర వరప్రసాద్ గారు..

## ఈ పండక్కి వస్తున్నారనే ట్యాగ్

అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓసినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. లేడి సూపర్ స్టార్ నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి సినిమా కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి మరియు గోల్డ్ బాక్స్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ శుక్రవారం మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఈ సినిమా -టైటిల్ ను రిలీజ్ చేయనున్నారు. ఇందుకోసం భారీ ఈవెంట్ ప్లాన్ చేసింది యూనిట్. హైదరాబాద్ లోని ప్రసాద్ ఐమాక్స్ బిగ్ స్క్రీన్ లో ఉదయం 10 గంటలకు భారీ ఈవెంట్ నిర్వహించనున్నారు. అలాగే ఉదయం 11.25 గంటలకు మెగా 157 - టైటిల్ గ్లిమ్స్ ను కూడా రిలీజ్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమామాకు 'మన శివ శంకర వరప్రసాద్ గారు' టైటిల్ తో 'ఈ పండక్కి వస్తున్నారు' ట్యాగ్ లైన్ ను ఫిక్స్ చేసారు. ఈ చిత్రంలో డ్రిల్ మాస్టర్ గా కనిపిస్తున్న మెగా స్టార్ చిరు తన వింటేజ్ కామెడీ -టైమింగ్ తో అదరగొట్టబోతున్నాడని సమాచారం. ఈ సినిమాతో వింటేజ్ చిరు మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మాస్ మ్యూజిక్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిరు అనిల్ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని ఇదివరకే ప్రకటించారు మేకర్స్. భారీ అంచనాల మధ్య వస్తున్న చిరు - అనిల్ కాంబో ఎంతటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.




# దర్శకత్వంలోకి నేహాశర్మ

చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ. ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ- ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకు నేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారింది. ఓ లీడింగ్ ఓటీ-టీ-ఎ÷-లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి.మరి అజయ్ దేవ్‌గన్ టీ-ం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ- అమాంతం పెరిగిపోతుంది. సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్టు- సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇక హీరోయిన్‌గా సరైన బ్రేక్ అందుకోలేకపోయిన నేహాశర్మ దర్శకురాలిగా మంచి సక్సెస్ అందుకోవాలని అందరూ విష్ చేస్తున్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న నాగచైతన్య దంపతులు

తిరుమల శ్రీవారిని సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో అక్కినేని నాగచైతన్య, శోభిత దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో నాగచైతన్య దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సినీ దర్శకుడు తివిక్రమ్ శ్రీవారిని దర్శించుకున్నారు.



# హోటల్‌కు రమ్మన్న రాజకీయ నాయకుడు

## మళయాల నటిరిని ఆన్ జార్జ్ సంచలన ఆరోపణలు

మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఇటీవలే తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. హేమ కమిటీ- నివేదిక తర్వాత పలువురు తారలు తమకు ఎదురైన అనుభవాలను ఒక్కొక్కటికగా బయట పెడుతున్నారు. తాజాగా మరో నటి , మాజీ జర్నలిస్ట్ రిని ఆన్ జార్జ్ ఓ యువ రాజకీయ నాయకుడిపై చేసిన ఆరోపణలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ యువ రాజకీయ నాయకుడు తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ రిని ఆన్ జార్జ్ ఆరోపించింది. ఫైవ్‌స్టార్ హోటల్‌లో రూమ్ బుక్ చేశాను రమ్మంటూ అభ్యంతరకరమైన సందేశాలు పంపిస్తూ వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో ఈ ఆరోపణలు చేసింది. అయితే, ఆ యువ నాయకుడు ఎవరన్నది మాత్రం చెప్పలేదు. పేరు, పార్టీ వంటి వివరాలు చెప్పేందుకు ఆమె నిరాకరించింది. అయితే, నటి ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేరళలోని బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ యువ రాజకీయ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాహుల్ మంకూటిల్‌గా తెలిపింది. నటి ఆరోపణలతో పాలక్కాడ్ జిల్లాలోని ఎమ్మెల్యే కార్యాలయం వెలుపల నిరసనకు దిగింది.



# నిగ్రహం కోల్పోతున్న నేతలు

- విమర్శల్లో బజారు భాష తగదు



**హైదరాబాద్,ఆగస్ట్21( వెలుతురు):**
రాజకీయాల్లో విమర్శలు సహజమే. కానీ దానికోసం ఉపయోగిస్తున్న భాషే జుగుప్స కలిగిస్తోంది. నేతలు హుందాగా మాట్లాడాలి. హుందాగా వ్యవహరించాలి. మాటతీరు మనిషి హుందాతనం పెంచుతుంది. అవతలి వ్యక్తిపై ఎంతటి కసి ఉన్నా, వ్యతిరేకత ఉన్నా భాషతో జాగ్రత్తా ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అనుకుంటే..నిత్య జీవితంలో కూడా పత్రికల్లో వాడని భాషను వాడుతున్నారు. ఇష్టానుసారం మాటలు తూలుతున్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో అడ్డమైన తిట్లు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుష పదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. భాష విషయంలో ఈ మధ్య కెటిఆర్, జగన్ పోటీపడి విమర్శలు చేస్తున్నారు. పలు సందర్భాల్లో సిఎం రేవంత్ రెడ్డి కూడా కట్టుతప్పుతున్నారు. సిఎంగా ఆయనకు ఇది ఉచితం కాదు. మంత్రిగా, సిఎంగా చేసిన కెటిఆర్, జగన్‌లకుకూడా ఇది సరికాదు. మహిళానేత రోజా కూడా ఇలాగే మాట్లాడుతుంటారు. తాము పదవుల్లో ఉన్నా లేకున్నా జ్ఞానం లేకుండా మాట్లాడరాదు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విమర్శల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. రాజకీయ నాయకులు భాష వాడేప్పుడు నోరు జారరాదని మాజీ ఉపరాష్ట్రపతి వెక్కయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఆయన మాటలు మననంలోకి తీసుకోవాలి. రాజకీయాల్లో బజారు భాష రాకుండా చూస్తే మంచిది.

## యూరియా కోసం రైతుల అష్టకష్టాలు

**- సొమ్మసిల్లిపడిపోయిన రైతు.. తలకు గాయాలు**

**మహబూబాబాద్, ఆగస్టు21( వెలుతురు):**
రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. తెల్లవారుజామునే సహకార కేంద్రాలకు వద్దకు చేరుకుని పడిగాపులు కాస్తున్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లు సాగును పండుగలా చేసిన రైతులు కాంగ్రెస్ ఏలుబడిలో ఒక్క యూరియా బస్తా కోసం రక్తం చిందించాల్సిన దుస్థితి నేడు రాష్ట్రంలో నెలకొంది. సాగు నీళ్లు ఇవ్వరు, కరెంట్ సరఫరా చేయరు, కనీసం ఎరువులు, పురుగు మందులు కూడా అందించడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైం దని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా బస్తాల కోసం రైతులు యుద్ధం చేయాల్సిన దారుణ పరిస్థితులు నేడు రాష్ట్రంలో నెలకొన్నాయి. తాజాగా మహబూబాబాద జిల్లా మరిపెడ మండలం మల్లమ్మ కుంట తండాకు చెందిన అజ్మీరా లక్క, విజయ అనే దంపతులకు 20 రోజులైనా యూరియా దొరకడం లేదని ఇవాళ ఇస్తున్నారని తెలిసి భార్య భర్తలు వచ్చి క్యూలైన్‌లో నిలబడ్డారు. అయితే లక్కకు గతంలో పక్షపాతం వచ్చి ఇబ్బంది పడుతున్నాడు. అదే బాధలో యూరియా కోసం గురువారం రాగా లైన్‌లో నిలబడి ఒక్కసారిగా సొమ్మసిల్లి మెట్ల పైనుంచి కింద పడడంతో తల పగిలి తీవ్ర గాయమైంది. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది లక్కను ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల కష్టాలను చూసి సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**- కాంగ్రెస్‌పై కావాలనే విష ప్రచారం : మంత్రి తుమ్మల**



**హైదరాబాద్, ఆగస్టు21( వెలుతురు):**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని, యూరియా విషయంలో కావాలనే బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం చేస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా సరఫరాపై బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావుకు పలుకుబడి ఉంటే కేంద్రం నుంచి యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. అయితే ఆయనకు అంత పలుకుబడి ఉందని తాను అనుకోవడం లేదని చెప్పారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారతదేశం యూరియాను దిగుమతి చేసుకోలేకపోతున్నదని వెల్లడించారు. యూరియాను దాచుకుని తాము ఏం చేసుకుంటామని ప్రశ్నించారు. పదేపదే రాంచందర్ రావు విమర్శలు సరికాదన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. యూరియాపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా మాట్లాడాలన్నారు. కేంద్రాన్ని ఒప్పించి రాంచందర్‌రావు యూరియా తెప్పించాలని కోరారు. యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తున్నామన్నారు. కేంద్రం కూడా సహకరించాలని కోరారు. రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలని చెప్పారు. అత్యవసరాన్ని గుర్తించి యూరియాను త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యూరియాను కనీసం చూడని నేతలు కూడా విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పెద్దపెద్ద మాటలు మాట్లాడి అభాసుపాలుకావొద్దని సూచించారు. తనను విమర్శించే వారు కేంద్రమంత్రి నడ్డాను అడగవచ్చని చెప్పారు. యూరియా సరఫరాపై అన్ని లెక్కలు ఇస్తున్నానని వెల్లడించారు. రాంచందర్‌రావు అంటే తనకు గౌరవం ఉందని, అబద్ధాలు చెప్పి బీజేపీని బాగుచేయాలంటే సాధ్యం కాదన్నారు. రైతులపై రాజకీయాలు చేసి పార్టీని పెంచుకోలేరని వెల్లడించారు. రాంచందర్‌రావు వాస్తవాలు ఒప్పుకోవాలని హితవుపలికారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

### యూరియా కోసం రైతులకు అగచాట్లు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



**నల్లగొండ, ఆగస్టు21( వెలుతురు):**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిలో భాగంగానే ఇప్పుడు యూరియా కష్టాలు అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారని అన్నారు. నల్లగొండలోని బీఆరెస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధార పడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. కెసిఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారు. వ్యవసాయ రంగం పై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. కనీసం సీజన్‌లో నాలుగు సార్లు రివ్యూ జరిగేది రైతులు విత్తనాల కోసం, ఎరువుల కోసం ఇబ్బందులు పడడం దారుణం. గతంలో ధాన్యం కొనుగోళ్లకు రైతులు ఇబ్బంది పడ్డారు. కరెంట్ కోసం ఇబ్బందులు మొదలయ్యాయి. యూరియా కొరత వెనక కొంతమంది మంత్రులు, అధికారులు ఉన్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు. గతంలో నల్లగొండ మంత్రి ధాన్యం కొనుగోళ్లలోను కమీషన్లు తీసుకుని రైతులను గాలికి వదిలేసారు. గతంలో మేము వస్తే అన్ని తెస్తామన్నారు. ఢిల్లీకి 56 సార్లు వెళ్లిన సీఎం కనీసం ఎరువులు తేలేవా? అని ప్రశ్నించారు. పోలీసులతో పహారా, లాఠీఛార్జ్ లతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకుని పదవులు తెచ్చుకునే కాంగ్రెస్ నేతలకు..రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తెచ్చారని ధ్వజమెత్తారు. నల్లగొండ నియోజకవర్గంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఇద్దరూ మంత్రులు ఉండి కూడా జిల్లాపై కనీసం రివ్యూ చేయలేదన్నారు. మంత్రుల తీరుతో నల్లగొండ జిల్లా ప్రతి రంగంలో తిరోగమానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కుతుంటే మంత్రులు సిగ్గు పడాలన్నారు. మంత్రికి చేత కాక అధికారులతో తప్పుడు పద్ధతుల్లో ప్రకటనలు చేయిస్తున్నారు. కొరత లేదని తప్పుడు ప్రకటనలు చేసే అధికారులు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. మంత్రుల బాధ్యతను మీరు నెత్తిన వేసుకుని ఇబ్బందులు పడొద్దని సూచించారు. అధికారుల ప్రకటన నిజం అయితే రైతులు ఇవ్వాళ కూడా ఎందుకు క్యూ లైన్ల లో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతులు ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యేలు గదారి కిశోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

- మంత్రి శ్రీనివాస్‌రెడ్డి



**ఖమ్మం, ఆగస్టు21 ఆగస్టు21( వెలుతురు):**
కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం తిరుమలాయపాలెం మండలంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేతలు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు ఇస్తే.. తమ ప్రభుత్వం రూ.12 వేల చొప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చిందని తెలిపారు. పేదలకు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఈ ప్రభుత్వం 7 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని పొంగులేటి స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో కోళ్ల ఫారాల్లో, రైస్ మిల్లుల్లో హాస్టల్స్ నిర్వహిస్తే.. ఈ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతును రాజు చేసే పనిలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుటుందని వివరించారు. ధరణిని ఎత్తివేసి, భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు మేలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమానికి ప్రజలే అండగా ఉన్నారని పొంగులేటి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతక ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. కేంద్రం తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రంలో రైతులు కష్టాలు పడుతుంటే.. చూస్తున్నారు తప్ప ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే రైతులకు యూరియాను సరఫరా చేస్తామని పొంగులేటి స్పష్టం చేశారు.

## విద్యుత్ షాక్ ఘటనలు దురదుష్టకరం

### కేబుల్‌వైర్లతో కరెంట్ లైన్లపై ఒత్తిడి : ముషారప్ అలీ



**హైదరాబాద్, ఆగస్టు21 ఆగస్టు21( వెలుతురు):**
హైదరాబాద్ నగరంలో విద్యుత్ షాక్ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో ఏడుగురు చనిపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో సీఎండీ ముషారప్ అలీ మాట్లాడుతూ.. టీవీ కేబుల్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ రెగ్యులర్‌గా కరెంట్ వైర్లకు దగ్గరగా పెట్టడంతో వర్షా కాలంలో ఇబ్బందులు తలెత్తే.. ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ అంశంపై గ్రేటర్ పరిధిలోని కేబుల్ ఆపరేటర్స్‌తో చాల సార్లు సమావేశం ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా వాళ్ళు మారడం లేదన్నారు. అందువల్లే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తుందని స్పష్టంచేశారు. టీజీఎస్పీడీసీఎల్ సూచించిన ప్రమాణాల ప్రకారం కేబుల్ వైర్లు, సర్వీస్ ప్రొవైడర్లను వాడడం లేదన్నారు. ప్రస్తుతం వర్ష కాలంలో సాధ్యమైనంత వరకు జాగ్రత్తగా ఉండాలంటూ నగర వాసులకు ఆయన కీలక సూచన చేశారు. కేబుల్స్ కట్ చేయడం వల్ల ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయం చూడాలని ఇప్పటికే కేబుల్స్ ఆపరేటర్స్‌కు సూచించామన్నారు. అయితే కేబుల్స్ కట్ చేయడంపై తెలంగాణ హైకోర్టు కొన్ని కీలక సూచనలు చేసింది.. ఆ క్రమంలో కోర్టు వివరణ ఇచ్చిన తర్వాత.. తదుపరి యాక్షన్ ఉంటుందని సీఎండీ ముషారఫ్ అలీ వెల్లడించారు. కృష్ణాష్టమి సందర్భంగా హైదరాబాద్‌లోని రామాంతాపుర్‌లో భక్తులు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో కరెంట్ షాక్ తగిలి ఆరుగురు యువకులు మరణించారు. అలాగే మరో ప్రాంతాల్లో కరెంట్ షాక్ తగిలి మరో ఇద్దరు మరణించారు. అలాగే వినాయకుడి విగ్రహం తీసుకు వెళ్తూ మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో విద్యుత్ స్తంభాలకు ఉన్న ఇంటర్నెట్ కేబుళ్లను తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించింది. దీంతో నగరంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ దీపాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించారు. దీంతో ప్రభుత్వ చర్యలను కేబుల్ ఆపరేటర్లు ఖండించారు. ఆ క్రమంలో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీతో కేబు ల్ ఆపరేటర్లు బుధవారం సమావేశమయ్యారు. వీరి మధ్య జరిగిన చర్చలు సఫలమైనట్లు వార్త కథనాలు వెల్లడించిన విషయం విదితమే.

## బెట్టింగ్ కోసం తండ్రిని హత్య చేసిన కొడుకు

**వనపర్తి, ఆగస్టు21( వెలుతురు):**
కొందరు బెట్టింగ్‌కు అలవాటుపడి ఎంతటి దారుణాలకైనా తెగబడుతున్నారు. ఈక్రమంలో బెట్టింగ్ ఆడవద్దని చెప్పినందుకు తండ్రిని హత్యచేశాడు ఓ కొడుకు. వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లాలోని ఘన్‌పూర్ మండలం కోతుల కుంట తండాకు చెందిన కేతావత్ హనుమంతు (37)కు భార్య, ఇద్దరు కొడుకులు రవీందర్(19), సంతోష్ ఉన్నారు. వీరు జీవనోపాధి కోసం గచ్చిబౌలిలోని ఎన్టీఆర్‌నగర్‌కు వలస వచ్చి జీవిస్తున్నారు. హనుమంతు మేస్త్రీగా పని చేస్తుండగా, పెద్ద కొడుకు రవీందర్ ఇంటర్ పూర్తి చేసి జులాయిలా తిరుగుతూ, బెట్టింగ్ ఆడుతూ డబ్బులు పోగొట్టుకున్నాడు. ఇటీవల అప్పులు పెరిగిపోవడం, కుమారుడి ఉన్నత విద్యకు డబ్బుల్లేక హనుమంతు సొంతూరులోని భూమి తాకట్టు పెట్టి రూ.6 లక్షలు తెచ్చాడు. ఈ డబ్బులపై కన్నేసిన రవీందర్ బ్యాంకులో వేస్తే భద్రంగా ఉంటుందని తన అకౌంట్‌లో రూ.2.5 లక్షలు జమ చేయించుకున్నాడు. ఈ డబ్బులను బెట్టింగ్ యాప్‌లో పెట్టి మొత్తం పోగొట్టుకున్నాడు. అకౌంట్‌లో ఉన్న డబ్బులు విత్ డ్రా చేద్దామని తండ్రి అడగ్గా స్నేహితుడికి ఇచ్చానని, త్వరలోనే ఇస్తాడని నమ్మించాడు. ఈ విషయంలో, అలానే బెట్టింగ్ ఆపాలని తండ్రి హనుమంతు, కొడుకు మధ్య తరచూ గొడవలు జరుగుతుండడంతో తండ్రిపై కక్ష పెంచుకున్నాడు. మంగళవారం మధ్యాహ్నం తండ్రి డబ్బుల గురించి నిలదీయగా స్నేహితుడు ఇచ్చేందుకు వస్తున్నాడంటూ ఎన్టీఆర్ నగర్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు.తన స్నేహితుడు డబ్బులతో పాటు సర్‌ప్రైజ్ ఇస్తాడని చెప్పి తండ్రి కళ్లకు రవీందర్ గంతలు కట్టి మాటల్లో పెట్టి అప్పటికే తెచ్చుకున్న కత్తితో తండ్రి గొంతులో పొడిచాడు. తీవ్ర రక్తస్రావమై తండ్రి అక్కడికక్కడే కుప్పకూలి మరణించాడు.

## జాతీయ రహదారిపై ఎమ్మెల్యే అనుచరుల హల్‌చల్



**బెల్లంపల్లి, ఆగస్టు21( వెలుతురు):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని కెమికల్ ఏరియా జాతీయ రహదారిపై బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పీఏలు, క్యాడర్ హల్‌చల్ చేశారు. బహిరంగంగా మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేస్తూ, చిందులు వేస్తూ కేరింతలు కొట్టారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రభుత్వ పీఏ రామకృష్ణ, డ్రైవర్ మోసిన్, శేఖర్, పీఏ గడ్డం ప్రసాద్, రామకృష్ణ, ఎమ్మెల్యే సన్నిహితుడు రమేష్, యూత్ నాయకుడు శ్యామ్ రోడ్డుపై చిందులు వేశారు. అటువైపుగా వెళ్తున్న వాహన చోదకులు, ప్రజలు భయభ్రాంతులకు గురై ఇబ్బందులు పడ్డారు. నడిరోడ్డుపై మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం మత్తులో చిందులు వేసిన ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జల్సాలు చేసుకోవాలి కానీ ఇలా బహిరంగంగా చిందులు వేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అధికారులపై దాడి చేస్తే ఉపేక్షించొద్దు

**- ఏపీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్**



**హైదరాబాద్, ఆగస్టు21 ఆగస్టు21( వెలుతురు):**
అధికారులపై దాడి చేసింది ఎవరైనా ఉపేక్షించవద్దని, కఠిన చర్యలు తీసుకోలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులపై దాడి చేసిన ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారని.. ఈ విషయం చాలా మంచిదేనని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులపైన దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయనే మంచి సందేశాన్ని పవన్ కల్యాణ్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని కాపాడే బాధ్యత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైన కూడా ఉంటుందని సూచించారు. శ్రీశైలం జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడానికి యావత్ భారతదేశం నుంచి భక్తులు చాలామంది వస్తారని.. కానీ దురదృష్టం ఏంటంటే గతంలో రాజకీయ పార్టీల నేతలు కొన్ని పాపాలు అక్కడ చేశారని గుర్తుచేశారు. శ్రీశైలం చాలా పెద్ద పవిత్ర స్థలం, కానీ ఈ పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి కుట్రలు చాలా కాలంగా జరుగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి ముస్లింలను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని షాకింగ్ కామెంట్స్ చేశారు. మునుపటి పార్టీలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి క్రైస్తవ కుటుంబాలను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com